# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 25-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 151 | పేజీలు: 4 | వెల: రూ.1/-



చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదుల ధర్నా 3

మమ్మల్ని చూసి మునిసిపల్ చైర్మన్ సైతం వార్డులో తిరగడం సంతోషకరం 5


# ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

- కెసిఆర్ సిద్ధమా అని ప్రశనించిన సిఎం రేవంత్
- కెటిఆర్, హరీష్ రావుల ప్రశ్నకు సమాధానం



హైదరాబాద్,జూలై24( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. బీఆర్ఎస్ తరపున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.



# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

- ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారు
- మహాలక్ష్మి పథకంతో కార్మికుల పెరిగిన భారం
- ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు

హైదరాబాద్,జూలై24( నిజం చెపుతాం న్యూస్ )

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ? అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమితరోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన పక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించ దలచుకున్నాను. మంత్రి ఎప్పటిలోగా అపాయింటెడ్ డే ప్రకటిస్తారు ? ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు ? పరిశీలనలో ఉంది.. చూస్తాం.. చేస్తామని కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్న. యూనియన్ పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు.


ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలి 5


# డబ్బులిస్తే దేనికైనా సిద్ధం అంటున్న ఈ.వో.?

- ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్ల కేటాయింపు.?

ఇంటి నెంబర్ల కేటాయింపుల్లో లక్షల్లో డిమాండ్.?

- బదిలీ ఖాయమనీ తెలియడంతో కార్యదర్శి బరితెగింపు.!

సర్కారు భూమికి ఎసరు.!

- నాయకులతో కలిసి 20 కోట్ల ప్రభుత్వ భూమికి స్కెచ్.?
- మౌనం పాటిస్తున్న రెవెన్యూ యంత్రాంగం.!

ఆ కార్యదర్శి పేరు చెబితే ఉలిక్కిపడుతున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు.!




పటాన్ చెరు జూలై 23 (నిజం చెపుతాం)

బాయ్యావలయ రహదారికీ ఆనుకొని,గ్రేటర్ హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న గ్రామం అది.వలయ రహదారి సాగే ప్రాంతాల్లో ఐటీ కారిడార్ గచ్చిబౌలి,హైటెక్ సిటీ ప్రాంతాల్లో విస్తరించింది.!ఇటు మేడ్చల్ వైపు సుల్తాన్పూర్ నుండి గండిమైసమ్మ మీదుగా మేడ్చల్ వరకు కాలుష్య రహిత పరిశ్రమలు స్థాపించడంతో పటాన్చెరు ను ఆనుకొని ప్రారంభమయ్యే వలయ రహదారి గ్రామం కావడంతో ఇక్కడి భూములకు విపరీతమైన ధరలు పలుకుతున్నాయి.!దీనిని ఆసరాగా చేసుకున్న ఆ గ్రామ కార్యదర్శి ప్రజల అవసరాలను సొమ్ము చేసుకుంటూ అవినీతిలో అగ్రస్థానానికి చేరుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.?అంతేకాకుండా ఈ అవినీతి గజ్జినీ మండల స్థాయి అధికారులకు అంతేకాకుండా జిల్లా స్థాయిలో కొందరు కారులకు తగిలించినట్లు ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి.? ఇతను చేసే అవినీతి బాగోతాలపై మండల స్థాయి అధికారులకు వివరిస్తే విచారించాల్సింది పోయి ఆ అవినీతి అధికారిని వెనకేసుకురావడమే ఇందుకు నిదర్శనం.!

## డబ్బులీస్తే దేనికైనా సిద్ధం.?

ఆ గ్రామ కార్యదర్శి అవినీతి ఏ స్థాయిలో ఉందంటే డబ్బులు ఇస్తే దేనికైనా సిద్ధం అనే విధంగా జంకు,బోంకు లేకుండా నిర్భయంగా అవినీతి సాగిస్తున్నట్లు తెలుస్తుంది.? ఈయన ప్రతాపానికి ఇక్కడ వ్యాపారం చేయడానికి వచ్చే నిర్మాణదారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు జంకుతున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్థాయిలో ఏదైనా పని నిమిత్తం ప్రభుత్వ రుసుము పక్కన పెడితే ఈన డిసైడ్ చేసింది ఇవ్వాల్సిందే.ఇవ్వకపోతే సదరు అనుమతులు రావు అన్న ఆరోపణలు ఉన్నాయి.మండల,జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు ఇవ్వాలనుకుంటే ఇచ్చుకోండి మీరు కోరిన అనుమతులు మాత్రం రావు అంటూ దర్జాగా అవినీతి బెదిరింపులకు పాల్పడడం ఈయన స్పెషాలిటీ.ప్రత్యేక అధికారుల పాలనను ఆసరాగా చేసుకుని ఆ గ్రామానికి చెందిన కొందరు రియల్ మాఫియా నాయకులతో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నట్లు బహిరంగంగా ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పంచాయతీకి సంబంధించిన కంప్యూటర్ సమాచారం,పాస్వర్డ్ అనధికారీకంగా ఆ గ్రామపంచాయతీలో ఉండే వ్యక్తుల వద్ద ఉంటుంది.అంటే ఈ కార్యదర్శి ఏ మేర బరితెగించాడో అర్థమవుతుంది.అంతే కాకుండా మండల,జిల్లా అధికారులకు ఇతనితీరుపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వెళ్లినా స్పందించే అధికారే లేడు అంటే ఆయన గారీ వ్యవస్థ ఎంత విస్తరించిందో ఇట్టే అర్థమవుతుంది.ఇక నిర్మాణ అనుమతుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఈయన అడిగినంత ముట్ట చెప్పితే ఖాళీ జాగాకైనా ఇట్టే ఇంటి నెంబర్ వచ్చేస్తుంది.ఐనా ఇక్కడ అడిగే నాధుడే ఉండడు.ఈ గ్రామ పరిధిలోని ఓ సర్వే నంబర్లో ఈమధ్యే నిబంధనలకు విరుద్ధంగా పాత తేదీలతో అనుమతి పత్రాలు సృష్టించి ఆగా మేఘాల మీద కోట్ల రూపాయల విలువచేసే భూముల్లో నిర్మాణాలు ప్రారంభించి పూర్తి దశ చేరుకున్నారు.దీనివల్ల పంచాయతీ రాజ్ శాఖ,హెచ్.ఎం.డి.ఏ కు నష్టం వాటిల్లింది.ఈ విషయం ఉన్నతాధికారుల వరకు వెళ్లినా ఏ అధికారి స్పందించిన పాపాన పోలేదు.ఇందులో ఈ కార్యదర్శి పాత్ర ఎనలేనిదీ.ఈ వ్యవహారం మండల,జిల్లా స్థాయి అధికారులకే కాకుండా జిల్లా కలెక్టర కు సైతం ఫిర్యాదులు వెళ్లినా స్పందించిన దాఖలాలు లేవు.ఇదే గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించే ఓ వ్యక్తి వ్యవహారం ఓ విషయమై పెను దుమారం రేపి సంచలనంగా మారినా ఈ కార్యదర్శి అన్నీ తానై చర్చలు,సంప్రదింపులు జరిపి 13 లక్షలతో వ్యవహారం పై బప్పందం కుదిర్చు తన వాటా తాను తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇక ఏముంది కార్యదర్శి చమత్కారంతో ఆ ఉద్యోగి చేసిన తప్పులన్నీ సమసీ పోయాయి.ఇది ఈ కార్యదర్శి వ్యవహార శైలి.

## కోట్ల విలువ చేసే సర్కారు భూమికీ స్కెచ్.?

ఈ గ్రామ పరిధిలోని ఓ సర్వే నంబర్ లో సుమారు 75 నుండి 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.అందులో కొంత స్థలాన్ని స్మశానావాటిక కూ,మరికొంత స్థలాన్ని ఓ దేవస్థానానికి కేటాయించారు.ఈ రెండు కలిపి సుమారు 5 ఎకరాల భూమికి మించి ఉండదు.మిగతా భూమిని ప్రభుత్వం అసైన్డ్ చేసి అసైనీలకు ఇచ్చింది.ఆ భూముల్లో అసైనీలు.వారి వారి కార్యకలాపాలు సాగించుకుంటున్నారు.దీంతో సమస్య లేదు కానీ ఇందులో ఎక్కడో తేడా జరిగి ఒక్క ఎకరా (గౌటానీ )భూమి మిగిలిపోయింది.దీనిపై కన్నేసిన ఆ గ్రామానికి చెందిన కొందరు రియల్ వ్యాపారులు ఈ కార్యదర్శి తో చేతులు కలిపి ఆ ఒక ఎకరా భూమినీ ఎలాగైనా స్వాహా చేయాలన్న దురుద్దేశంతో ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ భూమికి ఆనుకొని ఉన్న భూమిలో లేఅవుట్ అనుమతులు తీసుకొని పక్కనే ఉన్న ఒక ఎకరా ప్రభుత్వ (గౌటానీ )భూమిలో ప్లాట్లు చేసి విక్రయించాలన్న దురుద్దేశంతో రాత్రికి రాత్రే ఇక్కడ వారు అనుకున్న విధంగా ప్రణాళిక అమలు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలుస్తుంది.ఇందులో స్వామి కార్యం ప్రకారం అక్కడి ఒక ఎకరా (గౌటానీ) ప్రభుత్వ భూమి లోని ఖాళీ స్థలాలకు ఈ కార్యదర్శి ఇంటి నంబర్లు కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి.?ప్రస్తుతం ఆ ప్రభుత్వ భూమి సుమారు 20 కోట్లు పలుకుతుందని తెలుస్తుంది.

## మౌనం పాటిస్తున్న రెవెన్యూ యంత్రాంగం.!

ఈ విషయము పటాన్చెరు మండల తహసిల్ కార్యాలయంలో వివరణ కోరగా అవునా అంటూ ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.తప్పా ప్రభుత్వ భూమినీ కాపాడాలన్న ఉద్దేశం ఎక్కడ కనపడటం లేదు.పలుమార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు సమాచారం ఇస్తే ఆయన ఆ భూమి ఎక్కడ ఉందో చూపించాలని అడగడం సోచనీయం.చివరకు ఆ భూమిని చూపిస్తే త్వరలో సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం అంటూ చెప్పడం చూస్తుంటే ఇక్కడి అధికారుల బాధ్యతారహిత్యం స్పష్టంగా కనిపిస్తుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం ఎంత హాస్యాస్పదమో ఇక్కడ జరుగుతున్న అవినీతి,అక్రమాలు ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నా మేకపోతు గాంబీర్యం వ్యర్థం.కనుక ఈ గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటే కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కాపాడడంతోపాటు అవినీతి భాగోతంపై కొరడా రులీపించినట్లు అవుతుందని గ్రామస్తులు అంటున్నారు.

## బదిలీ ఖాయమని తెలిసి సర్దేసే పనిలో కార్యదర్శి.!

తన అక్రమ,అవినీతి భాగోతాల పై పదుల సంఖ్యలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు


మిగతా 2వ పేజిలో..

# ఎంఈవో- 1ల సమస్యలు పరిష్కరించాలి



విద్యామంత్రి లోకేష్ కు వినతి పత్రం అందచేసిన

ఎంఈవో-1సంఘం రాష్ట్ర నేతలు సామల సింహాచలం, బుక్కా రవి నాయక్

పరిశీలించి న్యాయం చేస్తామని మంత్రి హామీ

అమరావతి జులై 24, (నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యా శాఖాధి కారులు -1 ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందచేసినట్లు ఎంఈవో-1అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కా రవి నాయక్ లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు మంత్రిని అమరావతి సెక్రటేరియట్ బ్లాక్ నంబర్ 4 వద్ద బుధవారం కలిసి వినతిపత్రం అందజేశామన్నారు.

ప్రధానంగా ఎంఈవో-1లకు సెల్ఫ్ డ్రాయింగ్ అధికారం కల్పించాలని కోరామన్నారు. అదేవిధంగా ఎంఈవో-1లకు బదిలీలు చేపట్టాలని, ఎంఈవో కార్యాలయాల నిర్వహణా నిధులు మంజూరు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల ఎంఆర్సీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, కావున ఎంఆర్సీ లకు నూతన భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశామన్నారు.

ఎంఈవో 1 లకు జీవో నెంబర్ 89 లో నిర్దేశించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించేందుకు ఆర్జేడీ, డీఈవో లకు స్పష్టమైన సూచనలు విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. తమ వినతిపై విద్యామంత్రి సానుకూలంగా స్పందించి తొందరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రాష్ట్ర నాయకులు సామల సింహాచలం, రవి నాయక్ లు తెలిపారు. మంత్రి స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.


# ఈ నెల 30న నరసరావుపేటలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన



- పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కమిటీ ఆధ్వర్యంలో

వినుకొండ జూలై 24 (నిజం చెపుతాం) ఈనెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు నరసరావుపేట టౌన్ హాల్ లో పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కమిటీ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆయన జీవిత చరిత్ర ను వివరిస్తూ నాటక ప్రదర్శనను నిర్వహించినట్లు ప్రజానాట్య మండలి వినుకొండ కమిటీ సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అంబేద్కర్ వాదులు, అభిమానులు నాటక ప్రదర్శన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోవాలని సూచిస్తున్నాయని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ రచనలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,ముస్లిం మైనార్టీలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కే హనుమంత్ రెడ్డి, బొంకూరు వెంకటేశ్వర్లు, తిరుమల లక్ష్మి, రంజాన్ బి ఆంజనేయులు, వెంకటప్పయ్య లు పాల్గొన్నారు.

# మద్యం అక్రమాలు నిగ్గు తేల్చాలి



- జే-బ్రాండ్ మద్యం కుంభకోణంపై లోతైన విచారణ జరపాలి

దోచిన సొమ్ము రికవరీ చేయాలి

మద్యం కుంభకోణం కారకులను కఠినంగా శిక్షించాలి

అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖ శ్వేతపత్రంపై చర్చలో మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ రూరల్ జూలై 24 (నిజం చెపుతాం) రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై పూర్తిస్థాయిలో నిగ్గు తేల్చాలని, నిందితుల నుంచి దోచిన సొమ్మంతా రికవరీ చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఏపీ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది ప్రాణాలు తీసి, లక్షలమంది ప్రజల ఆరోగ్యాలు గుల్ల చేసి, కుటుంబాల్ని రోడ్డున పడేసిన జే-బ్రాండ్ మద్యం కుంభకోణంపై లోతైన విచారణ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన కోరారు. అధికారం చేతుల్లో ఉంది కదా అని నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన దుర్మార్గులు ఎవర్నీ వదిలపెట్టకూడదన్నారు. రాష్ట్ర అబ్కారీ శాఖపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఈ మేరకు శాసనసభలో చర్చలో భాగంగా మాట్లాడారు ఎమ్మెల్యే జీవీ. ఈ సందర్భంగానే ఏ కంపెనీలకు జగన్ ప్రభుత్వం దోచి పెట్టిందో ఆ దోచిన మొత్తాన్ని సదరు సంస్థల నుంచి తప్పనిసరిగా రికవరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా రికవరీ చేసిన సొమ్మును ప్రజోపయోగాలకి ఖర్చు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. అయిదేళ్ల పాటు ఎలాంటి హద్దు అదుపు లేకుండా వేలకోట్ల రూపాయల విలువైన అనధికారిక మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపితేనే ప్రజలకు అన్ని విషయాలు తెలిపే అవకాశం వస్తుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగం మొదలు పెట్టిన జీవీ శ్వేతపత్రాల విడుదల వల్ల గత ప్రభుత్వంలో జరిగిన లోటుపాట్లు, అవకతవకలపై రాష్ట్ర ప్రజలకు చాలా స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. మరీ ముఖ్యంగా జే-బ్రాండ్ నాసిరకం మద్యం వల్ల 35 సంవత్సరాల వయసున్న యువకుడు చనిపోవడం తాను ప్రత్యక్షంగా చూశానని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ బ్రాండ్లు తాగితే ప్రాణాలకు కూడా ప్రమాదమని చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఆ విషపూరిత మద్యం మొత్తం జగన్‌రెడ్డి బినామీ కంపెనీ లే సరఫరా చేశాయన్నారు జీవీ. అలా క్విడ్ ప్రో కో పద్ధతిలో దోచుకున్నారని, ప్రభుత్వఖజానాకు చేరాల్సిన సొమ్మును పెద్దఎత్తున లూటీ చేశారని ఆరోపించారు. అందుకే అక్రమార్కుల నుంచి రికవరీతో పాటు నాసిరకం మద్యం విక్రయించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టించి ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా చాలా నష్టం చేకూర్చారన్నారు. అనధికారికంగా కూడా పెద్దఎత్తున విక్రయాలు జరిగాయన్నారు. వీటన్నింటిపై ప్రత్యేక విచారణ జరిపి ఎన్ని కోట్ల మేర వ్యాపారం జరిగింది, ఎంతెంత దోచుకున్నారు అనేది విచారణ జరిపి వాటన్నింటినీ కూడా రికవరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించండి...



సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతా%శ్% న్యూస్ ::

మౌలిక వసతులు కల్పించాలంటూ మంత్రికి వినతి

టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం లక్ష్మీ నివాస్

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు అలాగే వసతి గృహాలకు సొంతభవనాల నిర్మించాలని చాలా ప్రాంతాల్లో వసతి గృహా భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, అంతేకాకుండా మౌలిక సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలా హాస్టల్లో టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బాలికల పాఠశాలల్లో కళాశాలలో గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలంటూ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ బుధవారం రవాణా మరియు వెనుకబడిన తరగతుల శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయం లో కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి ఆయన సనుకులంగా స్పందించారని తెలిపారు.%ఝూూ% రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్

# ప్రతి గ్రామాంలో దండోర జెండా ఆవిష్కరించాలి: చింత వినయ్ బాబు మాదిగ

సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతా%శ్% న్యూస్ ::::

స్థానిక డాక్టర్! బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డ సూర్యాపేట నందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం %వీ=ూా% జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మహాజనసోషలిస్టు పార్టీ (%మీ=ూా%) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజన నేత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు రాష్ట్రం లోని అన్ని గ్రామాలలో %వీ=ూా, మీ=ూా% గ్రామా కమిటీలు నిర్మాణ%శ్% చేయాలనీ మరియు దండోర జెండాలు ఆవిష్కారి%శ్%చాలని అన్నారు. గత 30స%శ్%"రాల సామాజిక న్యాయ %వీ=ూా% పోరాటాన్ని చూసి గౌరవ శ్రీ నరేంద్రమోడీ గారు మాదిగల విశ్వరూప మహాసభకు హాజరై భావోద్వేగంతో మాట్లాడి మనకు అ%శ్%డగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది..అందుకు మనం బిజెపి పార్టీకి మద్దతు పలికి అనూహ్యంగాతెలుగు రాష్ట్రాల్లో బిజెపి పార్టీని గెలిపించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. త్వరలోనే %ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం నెరవేరనుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, %వీ=ూా%జాతీయకార్యదర్శి బొజ్జసైదులు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు కొత్తపెల్లి ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు పుట్టల మల్లేష్, అంజపెల్లి శ్రీనివాస్ మాదిగ, దైదశ్రీను మాదిగ, మాదిగవిద్యార్థిసమైక్య(%మీఖీ%)జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బొజ్జవెంకన్న మాదిగ, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, సూర్యాపేటమండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాతకోటి నాగరాజు,ములుగురి రాజు మాదిగ, మాదిగమహిళాసమాఖ్య (%వీమీ%)నాయకురాలు మామిడిసంధ్య మాదిగ, మాదిగ జర్నలిస్ట్ సమాఖ్య( %వీజీఖీ%) నాయకుడు ఒగ్గువిశాఖ్ మాదిగ, (%ఎనూా%) వికలాంగులహక్కులపోరాటసమితి జిల్లా ఉపాధ్యక్షుడు,కార్యదర్శి చింతసాంబయ్య మాదిగ, మిద్దెసైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మిరియాల చిన్ని మాదిగ, చెరుకుపల్లి మైకల్ మాదిగ, పంతం గురవయ్య మాదిగ, పంతం లింగయ్య మాదిగ, బొజ్జభరత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో జర్నలిస్ట్ నాంపల్లి సందీప్



సూర్యాపేట్ జూలై 24 నిజం చెపుతాం న్యూస్ :::::

స్వర్గస్తులైనందున వారి పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన %దీ=ూా% రాష్ట్ర నాయకులు అన్న గండూరి ప్రకాష్ ..

# కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ..

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....




సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతాం న్యూస్ :::

ప్రభుత్వ పాఠశాలలో విద్య తో ఇతర రంగాలలో కూడా నైపుణ్యత సాదించెల భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ఇమాంపేట లోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ డైనింగ్ ఎరియా, తరగతి గదులు ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తు తొమ్మిదవ,పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటంచారు. విద్య భోధన తీరును, ఆదనవు క్లాసుల గురించి, మేను ప్రకారం భోజనానికి సంబంధించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి వంట గదిలో బియ్యం,కూరగాయలను, వంట నూనె ను పరిశీలించి విద్యార్థులకు మేను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, గుణాత్మక విద్యను భోదించాలని, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలి, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకి సూచించారు. పిల్లల అవసరాలను,ఆటస్థలం,ప్రహరి గొడ, ఆధనపు తరగతి గదుల గురించి ఇతర ఆవసరాలను కలెక్టర్కు ఉపాధ్యాయులు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలుదుర్గాభవాని , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులిస్తే దేనికైనా సిద్ధం అంటున్న ఓ ఈ.వో.!




**మొదటిపేజీ తరువాయి..**

వెళ్లినందుకుగాను త్వరలో బదిలీ ఖాయమని తెలుసుకున్న ఆ కార్యదర్శి సర్దేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈన సొంతంగా అనధికారికంగా ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఇద్దరు వ్యక్తులను తన వద్ద పనికి కుదుర్చుకొని ఇక్కడి తెర వెనుక భాగోతాలను ఆ ఇద్దరితో జరిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.గత నాలుగు రోజుల క్రితం అందులో ఒకరిని మండల స్థాయి ఉన్నతాధికారి తో కలిసి కార్యదర్శి ఇక్కడి గ్రామపంచాయతీ సమాచారం అంతా గుట్టు చప్పుడు కాకుండా ఎవరు బహిర్గతం చేరవేస్తున్నారో చెప్పండి అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం.దీంతో బదిలీ తప్పదు అని నిర్ధారించుకున్న ఆ కార్యదర్శి తాను చేసిన అక్రమాల మచ్చలను తూడిపేసి,మాయం చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది.కనుక ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత ఉంది.

# పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకులుమీడియా సమావేశం



నేరేడు చర్ల 24(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేరళ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ గోలి మధుసూదన్ రెడ్డి.నేరేడుచర్ల లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బడ్జెట్ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ఎండగట్టారు, కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణకు అనేక రకాలుగా అభివృద్ధిసంక్షేమంలో మంచి బడ్జెట్ ని అందజేసింది. కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందో హామీలు నెరవేర్చలేక కేంద్రం మీద నిందలు వేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ పై ప్రజలలో వ్యతిరేకత గ్యారెంటీ ల పేరుతో ఏదో అదృష్టవశాత్తు ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి గారిని దూషించడం చేతకానితనానికి నిదర్శనం అన్నారు, రైతులను కర్షకులను మహిళలను గ్యారంటీ ల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారని మభ్యపెడుతున్నారని వారు అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రతి పథకానికి రేషన్ కార్డు లింకు పెట్టి మాయచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలోసూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్ కుమార్ యాదవ్, పాలకవీడు మండల అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, పల్లెపంగ వీరబాబు, జూలూరి అశోక్, తాళ్ల నరేందర్ రెడ్డి, కడారి ఎల్లయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి బక్కిరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మంద లాజర్, చింతలచెరువు సతీష్, కాల్వ సైదులు, నాగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నరి నాయక్, కొణతం కిరణ్, దేవి రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాన్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు ప్లేట్ల పంపిణీ





- ఫౌండేషన్ సేవలు అభినందనీయం బుడిగే పెంటయ్య గౌడ్
- విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి జూకంటి ప్రవీణ్ కుమార్
- పేద విద్యార్థులకు తోడ్పాటు అందించడం గొప్ప విషయం ఇంజ మహేష్

యాదగిరిగుట్ట,జూలై 24(నిజంచెపుతాం) విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,ఎంఈఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజా మహేష్ పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి ప్రాథమిక పాఠశాలలో దేవాన్ష్ ఫౌండేషన్ చైర్మన్ మీస మల్లయ్య,శశికళ ఆధ్వర్యంలో,విద్యార్థులకు భోజనం ప్లేట్లు మరియు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు భోజన ప్లేట్లు, నోటు పుస్తకాలు మరియు పెన్నులు అందించడం. తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్న.దేవాన్ష్ ఫౌండేషన్ ను వారు అభినందించారు.దేవాన్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.విద్యార్థులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాన్ష్ కుటుంబ సభ్యులు మీస వెంకటేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీద పాండురంగం,అధ్యాపకులు సోమయ్య,నాయకులు డొంకెన బాలరాజు గౌడ్, సుంకే ప్రసాద్, డొంకెన గణేష్ గౌడ్,కొంగరి నరహరి,బింగి శివానంద్,కటకం జ్ఞానేశ్వర్,గుజ్జుక శ్రీనివాస్, పుట్ట సాయినాథ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న జరిగే ఢిల్లీలో మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయాలి



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురెళ్ళ రమేష్ మాదిగ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 24(నిజం చెపుతాం)

ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎంఆర్ పీ ఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్ మాదిగ అన్నారు.

భువనగిరి కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో బుధవారం రోజున హలో మాదిగ ఛలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో మాదిగ మాదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి చెయ్యకపోవడం , అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్య ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వరీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగాపురం స్వామి,రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సంఘీ స్వామి,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి వెంకట్,జిల్లా నాయకులు ఇటికాల శ్రీను,కొంపల్లి భాస్కర్,వివిధ మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి,తుడి నారాయణ,జెరిపోతుల యాదగిరి,ముడుగుల రామచందర్,బొట్ల పరమేష్, మైలారం రమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు లో సినిమా షూటింగ్ సందడి



ఆలేరు జులై 24 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సినిమా షూటింగ్ నిర్వహించారు.మనీష్ గౌర్ హాలీవుడ్ ఫిలిమ్స్ సమర్పించు ప్రొడక్షన్ నెంబర్ 2 ఈ సినిమా దర్శకుడు టి.రాము మాట్లాడుతూ ఇది మంచి కుటుంబ కథా చిత్రం అని సినిమాలోని ముఖ్య సన్నివేశాలు ఆలేరు మండలంలోని పరిసర గ్రామాల్లో చిత్రీకరించినట్లు తెలిపారు.ఈ చిత్రంలోని నటీనటుల దర్శకుడు టీ.రాము, కో-డైరెక్టర్ పోపూరిజ్వాల,సాయి అసిస్టెంట్ డైరెక్టర్ టి.సంధ్య, సంగీతం:అనిల్ కుమార్,చెన్నై పి.వి.నారాయణ (కెమెరా మేన్) వేణు (ఎడిటర్) మేకప్ మ్యాన్: నారాయణ,హీరో: వేములపల్లి,వసంత్ కుమార్,హీరోయిన్: రమ్య,బలగం వీణ,శిరీష ఉన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన మాదుగోని నరేంద్ర గౌడ్ కు సన్మానం



మునుగోడు జులై 24 (నిజం చెబుతాం): భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికయిన మాదగోని నరేందర్ గౌడ్ ను మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగుదాల లింగస్వామి గౌడ్,అక్కెన పల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మ చారి,కర్నాటి లింగయ్య,ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బై కాని లింగుస్వామి, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి స్వామి,సీనియర్ నాయకులు గోపాల్, దాం విష్ణు, ఏర్పుల నగేష్, నరేందర్రా, వెంకన్న, రాజ భాస్కర్, పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## సాగు భూముల్లో పోలీస్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయద్దు

- రద్దు చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
- సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు బి,వెంకట్



సంస్థాన్ నారాయణపురం, జూన్ 24 (నిజంచెపుతాం):అసైన్మెంట్ రైతుల సాగు భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయొద్దని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ,వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు.ప్రభుత్వం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పోలీస్ శిక్షణ శిబిరం సర్వేనెంబర్ 255 భూములను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం యువజన సంఘాల తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన బాధిత రైతులతో మాట్లాడారు.బాధిత రైతుల పక్షాన సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఐక్య ఉద్యమాల ద్వారానే పోలీసు శిక్షణ శిబిరాన్ని వెనక్కి పంపించాలని ధైర్యం చెప్పారు.ప్రభుత్వం ఈ ప్రాంతానికి సాగునీటి వసతే కల్పించలేదు.వర్షాలు కురవలేదు రైతులు సాగేట్ల చేస్తారని ప్రశ్నించారు.సాగు చేయనంత మాత్రాన పేదల భూములు గుంజుకుంటారా అన్నారు హైదరాబాదులో ఇల్లు కట్టని ప్లాట్లు ఉంటే గుంజుకుంటున్నారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




ఎస్.ఐ వెంకట శ్రీను

ఆలేరు జులై 24 (నిజం చెపుతాం)

ఎస్ఎఫ్ఐ.,డి వై ఎఫ్ ఐ పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో ఎస్.ఆర్ కళాశాలలో యువత మత్తు పదార్థాలు,ఈవ్ టీజింగ్ లపై అవగాహన సదస్సు ,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలేరు ఎస్సై జి.వెంకట శ్రీను మాట్లాడుతూ యువత తెలిసి తెలియని వయసులో మత్తు పదార్థాలు ఈవ్ టీజింగ్ కు దూరంగా ఉండాలని అన్నారు.తెలిసి తెలియని ఈ వయసులో మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఈ మత్తు పదార్థాలు నాడీ మండల వ్యవస్థను నాశనం చేస్తాయని మెదడు పనిచేయకుండా అరాచకవాదులు సంఘవిద్రోహశక్తులుగా మారే ప్రమాదం ఉందని తమ పిల్లల కోసం తల్లిదండ్రుల కంటున్న కలలు కళ్ళలుగా మారుతాయని తమ తల్లిదండ్రులకు ఆధారంగా నిలబడవలసిన పిల్లలు తల్లిదండ్రులకే భారంగా మారె పరిస్థితులు వస్తాయని అన్నారు.యువత ఈవ్ టీజింగ్ కు దూరంగా ఉండాలని విద్యార్థినులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎల్లవేళలా మేము మీకు తోడుగా ఉంటామని ఆయన అన్నారు.మంచి సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ నాయకులు సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ కంఠం రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రేగోటి ప్రశాంత్,గంధ మల్ల ధీరజ్,సాయి కళ్యాణ్,సిద్ధార్థ,పోలీసు సిబ్బంది సిహెచ్ చంద్రశేఖర్,బాలయ్య కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



మోటకొండూరు: జూలై 24(నిజం చెపుతాం)

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు పిలుపు. ఈనెల జూలై 27,28 తేదీలలో రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎం ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగే సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు తెలిపారు గురువారం రోజున మోట కొండూరు మండల కేంద్రంలో సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. నేడు దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదు ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసర ధరలు పెంచుతూ.. కార్మికులను మరింత ఆర్థిక ఇబ్బందులకు నెట్టివేస్తున్నారు కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తున్నాయి విమర్శించారు. దేశ స్వతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది శాస్త్ర. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో ఎనిమిది గంటల కార్మిక పని సమయాన్ని తగ్గించాల్సింది పోయి12 గంటలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడులను తీసుకొచ్చింది అనేక సమస్యలు చాలా పెండింగ్ ఉన్నటువంటి సమస్యల పైన సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులలో సంఘటిత అసంఘటిత కార్మికులు జయప్రదం చేయడం కోసం కార్మిక వర్గం పాల్గొని ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇన్చార్జి గోసంగి పరమేష్ భోగారం వీరస్వామి హమాలి సంఘం నాయకులు తొండల సతీష్ మండల నాయకులు అమ్మనబోలు పాండు వంగపల్లి దయాకర్ ఆడేపు శ్రీధర్ వెంకటయ్య బోట్ల లక్ష్మీనరసింహ బిక్షపతి తదితరులు పాల్గొన్నాం

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




తిరుమలగిరి( సాగర్) జులై 24(నిజం చెప్తాం న్యూస్)

తిరుమలగిరి సాగర్ మండలంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బి ఆర్ యస్ పార్టీ శ్రేణులు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు సమ్మక్క సారలమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నెల్లికల్ అర్బన్ పార్కులో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు , మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాసిం, చింతలపాలెం ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, నెల్లికల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బ రమేష్, గోడుమడక యూత్ అధ్యక్షులు వీరబోయిన రామరాజు, గొడుమడక సర్పంచ్ సలహాదారు వీరబోయిన మల్లికార్జున్ కడారి ఆంజనేయులు ఆలయపూజరులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల ఖమ్మంలో



ప్రారంభించిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి

సంస్థాన్ నారాయణపురం జులై 24 (నిజంచెపుతాం):చేనేత రంగానికి పట్టుకొమ్మ సంస్థాన్ నారాయణపురం మండలం

పట్టుపాక,గా పేరుగాంచిన

పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలోని పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో

శ్రీ సాయి చేనేత హస్త కళా ప్రదర్శన ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన పుట్టపాక మహిళ చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన విక్రయశాల

ను తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు,24 వ డివిజన్ కార్పొరేటర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు.దక్షిణ తెలంగాణ చేనేత రంగం లో మూలమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఎంతోమంది చేనేత కార్మికులు తమ కళాఖండాలతో ఎన్నో పద్మశ్రీ అవార్డులు,జాతీయ,అంతర్జాతీయ అవార్డులు సాధించారని అలాంటి పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులతో తయారుచేసిన వస్త్రాలతో ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(టియుడబ్ల్యూజే ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,పుట్టపాక గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామల భాస్కర్,పుట్టపాక మహిళ చేనేత ఉత్పత్తుల సంఘం అధ్యక్షురాలు సామల విజయలక్ష్మి,ప్రధాన కార్యదర్శి గజం పుష్పలత,కోశాధికారి పానుగంటి పద్మ,టి రామకృష్ణ , పి.వెంకట్రావు,సామల హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి పాలాభిషేకం



జూలై 24 నకిరేకల్ ( నిజం చెప్తాం )నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో గ్రామీణ రైతులకు, బడుగు బలహీన ప్రజలకోసంకేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జన రంజక బడ్జెట్ ను హర్షిస్తు ఈ రోజు సాయంత్రం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఫోటోకి శాలిగరారం మండల శాఖ జమ్మూ రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మండల వెంకన్న గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుడుగుంట్ల సాయన్న మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఎస్కే సయ్యద్ మండల యువమోర్చా అధ్యక్షుడు తోట వినోద్ మండల కార్యదర్శి అయితగోని గణేష్ చాడా శ్యాంసుందర్ రెడ్డి బోయపల్లి మహేష్ నిమ్మల సురేష్ చీమల శంకర్ పానుగంటి సైదులు కర్నాటి సైదులు బల్లెం సోములు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి. పోల గాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 24 (నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా ఉన్న మనోభావాలు దెబ్బ తినేలా కామెంటు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై 2016 చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోలగాని వెంకటేష్ గౌడ్ గారు ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గంలో దివ్యాంగుల మరియు దివ్యాంగుల ఉద్యోగుల సమక్షంలో వారు మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ నియమకాలలో దివ్యాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అవసరం లేదని రాజ్యాంగాన్ని ధిక్కరించిన ఆమె రాజ్యాంగం కల్పించిన ఉన్నత ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు దివ్యాంగుల కారని వైకల్యం శక్తిసామర్థ్యాలు మీద ప్రభావితం చూపదని శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఉత్తమ పార్లమెంటేరియన్ రహిత సూదిని జైపాల్ రెడ్డి బ్రెయిలీ లాంటి ఎంతోమంది దివ్యాంగులు వివిధ రంగాలో విశేష సేవలు అందించి నిరూపించారని వారి అందరి జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు బాలలత ఐఏఎస్ సంపాదించడమే కాకుండా త్యాగం చేసి ఎంతోమంది ఐఏఎస్ లను తయారు చేయడానికి కోచింగ్ సెంటర్లు పెట్టిన వారి కంటే గొప్పవారా మీరు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమెను విధుల నుంచి తొలగించాలని కోరినారు రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి తోటి రాష్ట్ర మంత్రి సీతక్క గారి తోటి ఆమెను విధుల నుంచి తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను అలాగే వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని వికలాంగులను దూషించిన అన్యాయం జరిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుచున్నాను

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి



కొటక్ మహేంద్ర నూతన బ్యాంకును ప్రారంభించిన కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్లిలిలిలిలి సూర్యాపేట జూలై 24 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

బ్యాంకు ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కొటక్ మహేంద్రా బ్యాంకు ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. చిరు వ్యాపారులకు రుణాలు అందించి ఆర్థికం వారు బలోపేతం కావడానికి సహకరించాలని తెలిపారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సేవలు అందించాలనికోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 120 వ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం అభినంద నియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కోటక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్లు రఘు ప్రసాద్, మన్నెం గోపిక, ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ మేనేజర్ నటరాజ్ బొకే, సుధా బ్యాంకు ఛైర్మన్ మీలా మహదేవ్, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, వ్యాపారస్తులు నరేంద్రుని శ్రీధర్, నరేంద్రుని విద్యాసాగర్, బ్యాంకు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం.



నేరేడు చర్ల 24 / నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మూలగుండ్ల వెంకటరెడ్డి అధ్యక్షతన లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి సహకారంతో నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పెన్సిల్స్ పెన్నులను సేవే మార్గంగా లైన్స్ క్లబ్ విద్యార్థులకు నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు అదేవిధంగా లయన్స్ క్లబ్ విద్యారంగంలో తెలివైన నిరుపేద విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..



నేరేడుచర్ల 24 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,చందమళ్ళ జయ బాబు,మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్,నాగెండ్ల శ్రీధర్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు,అరిబండి సురేష్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి,చిత్తలూరు సైదులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,రాపోల్ నవీన్,ఆరో వార్డు కౌన్సిలర్,తాళ్లూరి సాయిరాం,మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ,అనంతు శ్రీనివాస్ గౌడ్,ఇనుపాల పిచ్చిరెడ్డి,ఇంజమూరి రాజేష్, ఇంజమూరి రాములు.చిట్యాల శ్రీను,మరు శీను,ఇంజమూరి శీను,పోకబత్తిని శేఖర్,సుదర్శన్,లక్కమల రవీందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటితో చెరువులను కుంటలనునింపాలి.



రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్

నేరేడు చర్ల 24( నిజం చెపుతాం న్యూస్):

నాగార్జునసాగర్ ఎడమకాలవ ఆయకట్టు గ్రామాల్లో నీ ఊర చెరువులను సాగర్ నీటితో నింపాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాల్లోని గ్రామాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయని గ్రామాల్లో బోర్లు బావులు నీటిమట్టం పూర్తిగా పడిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. ఆర కోర వర్షాలు వస్తున్న చెరువుల్లోకి చుక్కనీరు రావడంలేదని ఇంటి అవసరాలకు వాడుకునే నీరు సైతం ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం సాగర్ నీటితో ఊర చెరువులను నింపితే గ్రామాల్లో నీటి ఊట నిలువలు పెరిగి ప్రజలకు, జంతుజాలాలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. తాగునీటి అవసరాల కోసం ఎడమకాల ద్వారా నీటిని విడుదల చేసి ఉన్నప్పటికీ గ్రామాల్లో ఉన్న పరిస్థితులు అర్థం చేసుకోకుండా కేవలం కొన్ని ప్రాంతాలకే నీటిని పరిమితం చేయడం సరైనది కాదని నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇబ్బందులను పరిశీలించి గ్రామ ఊర చెరువులను వెంటనే నింపాలని కోరారు.

## మమ్మల్ని చూసి మునిసిపల్ చైర్మన్ సైతం వార్డులో తిరగడం సంతోషకరం





సూర్యాపేట జూలై 24 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

అలాగే ఎమ్మెల్యే కూడా ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకోవాలి

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు 48వ వార్డులో మార్నింగ్ వాక్ లో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు ప్రజల్లో తిరిగితేనే ప్రజా సమస్యలు తెలుస్తాయని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48 వార్డులో వీధి వీధి తిరుగుతూ ప్రజాసమస్యలు తెలుసుకొని మాట్లాడారు. నిన్నటి వరకు ఇంటికే పరిమితమైన మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణమ్మ మేము వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహిస్తుండడం చూసి తాను వార్డుల్లో పర్యటించడం సంతోషకరమన్నారు. అలాగే సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి కూడా హైదరాబాద్ కె పరిమితం కాకుండా ప్రజల్లో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. మార్కెట్ వ్యాపారులు ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వర్షాకాలం కావడంతో పట్టణ ప్రజలకు పారిశుధ్య సమస్య లేకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. వారంలో మూడు రోజులు తప్పకుండా తను వార్డులు పర్యటిస్తానని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న అక్కడికక్కడే పరిష్కరిస్తానని అన్నారు.

## స్వతంత్ర న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ నాంపల్లి సందీప్



సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతా%శీ% న్యూస్:::::

పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి

## తుంగతుర్తి లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 24 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రం లో బి ఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకారామారావు పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఆ దేవుడు ఆయురారోగ్య లను అష్ట ఐశ్వర్యాలను ఇచ్చి భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించే విధంగా ఆశీర్వదించాలని దేవున్ని కోరారు .

ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్ మండల నాయకులు మల్లేపకవెంకన్న గునిగంటి యాదగిరి గాజులతెడ్డు హరి బాబు యాదగిరి పోలేపాక సోమయ్య మట్టిపెల్లి వెంకట్. నాగు నాయక్.. నరేష్ నాయక్ గోపగాని శ్రీనివాస్ వెంకట్ నర్సు సిమ్మాద్రి తడకమళ్ల రవి కుమార్ గోపగాని వెంకన్న లతిబ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## వెలమ సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సందడి



తుంగతుర్తి ప్రతినిధి జులై 24 నిజం చెపుతాం

పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున వెలమ కుటుంబ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆషాఢ మాస గోరింటాకు సందడిలో పాల్గొని, చేతులకు గోరింటాకు పెట్టుకొని పాటలు పాడుతూ మైమరిపించారు.

## చిలుకూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.



కోదాడ, జూలై 24 (నిజం చెపుతాం)

చిలుకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బొల్లం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్ 10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూ చిలుకూరు మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి నరసయ్య ,జనార్ధన్, అన్నపూర్ణ, అంబాల వెంకటి, అంబాల రాంబాబు, కొట్టు పాషా, కొడారు రాంబాబు , అమర గాని లింగరాజు,షాకీర్, మైబెల్లి ,మాదాసు రాజు, రఫీ, ఉడుం నరసింహారావు, సిలివేరు నరసయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుఋణమాఫీ లో నిబంధనల పేరుతో అర్హులకు అన్యాయం చేయటం తగదు



సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి జూలై 24(నిజం చెపుతాం)

రాష్ట్రప్రభుత్వం రైతుఋణ మాఫీకి విధించిన నిబంధనల కారణంగా అర్హులైన చిన్న సన్నకారు రైతులు ఋణమాఫీకి నోచుకోవడం లేదని, ప్రభుత్వానికి రైతుల ఋణమాఫీ చేయాలి, రైతులకు న్యాయం చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి వుంటే, ప్రభుత్వ ఆంక్షలు సరిచేసీ రైతులకు న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఋణమాఫీ కానీ రైతులతో కలిసి సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించి, అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రియతమ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రీషెడ్యూల్ అయిన పంట అప్పులకు, ఋణమాఫీ వర్తించదని జీవోలో పేర్కొన్నారని, కొత్తగా పంట రుణాలు తీసుకొనేటప్పుడు బ్యాంకులు రీ షెడ్యూలు చేస్తాయని వారికి వర్తించదని అనటం కరెక్టు కాదని ఆయన అన్నారు. కొంతమంది రైతులు బ్యాంకుల నుండి తీసుకున్న అప్పులకు, ప్రతి సంవత్సరం వడ్డీ చెల్లిస్తు వున్నారని రీ షెడ్యూలు పేరుతో వారికి కూడ ఋణమాఫీ రాలేదని ఆయన అన్నారు. ఋణమాఫీ కటాఫ్ తేది 2018 సంవత్సరం గా నిర్ణయం చెయడం వలన అంతకు ముందు రుణాలు తీసుకున్న వారివి కూడ మాఫీ కాలేదని, వారికి తెరాస ప్రభుత్వం లో మాఫీ గాక అన్యాయం జరిగింది, అనుకుంటే ప్రస్తుత ప్రభుత్వం లో కూడ వారికి అన్యాయమే జరిగిందని అయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన క్షేత్ర స్తాయిలొ విచారణ జరిపి సాగు కొరకు బ్యాంకులలో తీసుకున్న రుణాలన్నింటినీ మాఫీ చేసి రైతులకు న్యాయం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబరు త్రిపుర%శీ% సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, పోకల అంజనేయులు, చేవ వెంకన్న, పోకల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా వేముల నరేష్ కుటుంబానికి 1,50,000/- ఆర్థికసాయం అందజేత.

మరో మారు మానవత్వం చాటుకున్న... మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్.

మాజీ ఎమ్మెల్యే కిషోర్ కు కృతజ్ఞతలు తెలిపిన నరేష్ కుటుంబ సభ్యులు

తుంగతుర్తి ప్రతినిధి జూలై 24 నిజం చెపుతాంశాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ గాయకుడు, సాంస్కృతిక కళాసారది కళాకారుడు వేముల నరేష్ గారు ఇటీవల మృతి చెందారు వారికి ముగ్గురు పిల్లలు వేముల అభిషేక్, ధనుష్ , తన్వి పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు శ్రీ కేటీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ముగ్గురు పిల్లల పేర్ల మీద స్థానిక ఎస్బిఐ బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేసి ఒక్కొక్కరి మీద రూ.50,000/- (యాభై వేల రూపాయలు) చొప్పున మొత్తం ?1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి బాండు పేపర్ ను వారి కుటుంబ సభ్యులు వేముల శైలజ బిఆర్ఎస్ మండల పార్టీ అగ్రశ్రేణి నాయకులు అందించారు ఈ సందర్భంగా వేముల శైలజ మాట్లాడుతూ ఇంటికి పెద్దదిక్కు కోల్పోయిన మాకు బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఒక లక్ష యాభై వేల రూపాయలు పిల్లల పేర్ల మీద డిపాజిట్ చేయించి మా కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. దీనితో ఊట్కూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## రైతుల తో ఆర్ డి ఓ క్వారీ పై ముఖా ముఖి విచారణ



వాస్తవాలను వెల్లడించిన రైతులు

మోతె ,జూలై 24 ( నిజం చెపుతాం )

మండల లోని రాఘవ పురం రెవిన్యూ పరిధిలో గల క్వారీ చుట్టు ప్రక్కల ఉన్న రైతుల తో ముఖ ముఖి మాట్లాడుతూ ఆర్ డి ఓ అర్ వేణు మాధవ్ రావు బుధవారం వివరాలు సేకరించి సంబంధిత రైతులను పలు రకాల అంశాల పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు క్వారీ నిర్వహణ ఎంత కాలం నుంచి జరుగుతున్నది ఇప్పటి వరకు ఇలాంటి సమస్యలు ఎందుకు రాలేదు ఇప్పుడు ఏ కారణంతో సమస్యలు వస్తున్నాయని పలువురు రైతులను వివరణ కోరగా క్వారీ చుట్టు ఉన్న నాలుగు దిక్కుల రైతులను ప్రశ్నించారు ఒకరు ఒకరుగా ఈ క్వారీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు గానీ రాళ్లు పడడం గాని దుమ్ము లేచి మా సెలకలల్లో పడటం గానీ జరగలేదు కానీ ప్రస్తుతం ఫిర్యాదు చేసిన పజ్జురు శేషయ్య అను వ్యక్తి గతంలో తను తన సెలకను అమ్మకానికి పెట్టి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడంలో బేరం కుదరక ఎవరికి వారు భూమి అమ్మడు కోనుడు చేయలేదు పక్క గట్టు వెంట ఉన్న రైతుల భూములలో ఎలాంటి దుమ్ము దూలి రాళ్లు పడకుండా సుమారు 500 మీటర్లు అవతలకి ఉన్న రైతు భూమిలో ఏమి పడటం లేదని కావాల్సి ఉన్నతాధికారులకు వారి నిర్వహణ చేస్తున్న యజమానిపై ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులు వివరించారు క్వారీ చుట్టూ తిరిగి మొత్తం భూమి విస్తీర్ణంలో ఎంత మేరకు రాళ్లు పడుతున్నాయి దువ్వ పడుతున్నది సిబ్బందితో ఆర్డీవో వేణు మాధవరావు తిరిగి విచారణ చేశారు అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ వారి చుట్టూ ఉన్న రైతులు తెలిపిన వివరాల ప్రకారం శేషయ్య అనే వ్యక్తి కి సంబంధించిన వ్యవసాయ భూమిలో ఎలాంటి నష్ట వాటిళ్ళలేదని భూమిలోకి రాలుపడటం కానీ జరగలేదని వివరించారు ఆర్ డి ఓ వెంట తహసిల్దార్ సంఘమిత్ర ఆర్ఐ మన్సూర్ అలీ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు

## రామినేని ఉదయ్ మృతి దిగ్భ్రాంతికరం



గరిడేపల్లి జూలై 24( నిజం చెపుతాం )

భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ సర్పంచ్ స్వర్గీయ రామినేని ప్రభాకర్ తనయుడు ఉదయ్ (36) ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని భాజపా జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని స్వస్థలమైన మర్రికుంట గ్రామంలో ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్చాల నుంచి నివాళులర్పించారు. భాజాపా ఉన్నతికి రామినేని కుటుంబం చేసిన ఎనలేని కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రామినేని కృష్ణయ్య, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎడవెల్లి బాటసారి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ మీరా, జెనిగల శ్రీనివాస్, చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.




కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.

– కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శిలి

సూర్యాపేట జిల్లా 24 నిజం చెపుతా%శీ% న్యూస్::::::

నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు మొండి చేయి చూపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణపై చూపిన విద్వేషాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నిన్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని, తెలంగాణకు వాటా ప్రకారం కేంద్ర బడ్జెట్ కేటాయిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురుచూసిన తెలంగాణ ప్రజలకు నిరాశే మిగిలింది అని అన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ బీహార్ కు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి అప్పుల్లో ఉన్న తెలంగాణకు మొండి చేయి చూపారు.దీనిని బట్టి గత పది సంవత్సరాల నుంచి తెలంగాణపై మోడీకున్న విద్వేషం ఎలాంటిదో అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు.అన్ని రాష్ట్రాల లాగానే తెలంగాణ నుండి కేంద్రానికి పన్నుల రూపంలో అధిక మొత్తంలో జీఎస్టీ చెల్లిస్తున్నాం కానీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మోడీ తన పక్షపాత ధోరణి అవలంబించాడు. ప్రధాన మంత్రి సీటు కాపాడుకోవడానికి పెట్టిన బడ్జెట్ తప్ప ప్రజా సంక్షేమం కోసం పెట్టింది కాదు అని విమర్శించారు. దీనికి నిరసనగా తెలంగాణలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు అదేవిధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగన్న, ఐఎఫ్టియు ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు,పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి, గణేష్,పద్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక వ్యాపారులు, కార్మికుల పొట్ట కొడుతున్న రాజస్థాన్ వ్యాపారులు



– నాసిరకం వస్తువులు విక్రయించి ప్రజలను మోసం చేయలేమన్న స్థానిక వ్యాపారులు

– రాజస్థాన్ నూతన దుకాణం ఏర్పాట్లు అడ్డుకున్న సూర్యాపేట ప్లైవుడ్ షాప్స్ అసోసియేషన్ నాయకులు

సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతాం న్యూస్ :::

సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాజస్థాన్ నుంచి వచ్చిన వ్యాపారులు ఇబ్బడి ముబ్బడిగా దుకాణాలను ఏర్పాటు చేస్తూ స్థానిక వ్యాపారుల పోట్టగొడుతున్నారని సూర్యాపేట ప్లైవుడ్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ దయాకర్ ఆరోపించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేస్తున్న రాజస్థాన్ కు చెందిన ప్లైవుడ్, హార్డ్వేర్ దుకాణాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుకొని మాట్లాడారు. రాజస్థాన్ నుంచి వచ్చిన వ్యాపారులు రెండో రకం వస్తువులను విక్రయిస్తూ ప్రజలకు తక్కువ ధరకు అమ్ముతున్నారని తాము నాణ్యమైన మొదటి రకం వస్తువులను విక్రయిస్తుంటే ప్రజలు నమ్మడం లేదన్నారు. దీంతో తమ వ్యాపారాలు దెబ్బతింటు ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా రాజస్థాన్ కు చెందిన దుకాణాల్లో అక్కడి వారు మాత్రమే పని చేస్తున్నారని ఇక్కడివారిని పనిలో పెట్టుకోరని దీంతో స్థానికులకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. చెక్క పని చేసే కార్పెంటర్ వర్కర్లు సైతం రాజస్థాన్ నుంచి రావడంతో ఇక్కడ కార్పెంటర్స్ కు పని లేకుండా పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు మొహం మొహం చూసుకునే స్థానికులకు మేము నాసిరకం వస్తువులు విక్రయించలేమని ప్రజలు ఈ విషయాన్ని గమనించి రాజస్థాన్ దుకాణాలను దూరం పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్లైవుడ్ హార్డ్వేర్ దుకాణదారుల సంఘం కార్యదర్శి వెంపటి నవీన్, ఉపాధ్యక్షులు కేశవరపు కిరణ్, కోశాధికారి వెంకటాచారి, మధు, రాజు, శ్రీను, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమము సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ తేజస్ నందు లాల్



పెన్ పహాడ్ జూలై 24 నిజం చెపుతాం:

మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ అన్నారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలో , పొదుపు కార్యాలయంలో మహిళ సమైక్య సమావేశం బుధవారం జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు జీవనుపాదుల కోసం పాడి గేదెలు, నాటు కోళ్లు, కిరాణం, బ్యూటీ పార్లర్, చికెన్ సెంటర్స్, పాల డైరీ, వివిధ రకాల చిరు వ్యాపారాలకు సహకారం అందిస్తుందని అన్నారు. మరియు చిన్న తరహా పరిశ్రమలు యూనిట్ను మండలంలో అన్ని సంఘ బంధాలలో ఉన్న సభ్యుల బ్యాంకు ద్వారా శ్రీనిధి ద్వారా రుణాలు తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని వివిధ గ్రామాల సంఘ సభ్యులకు సూచించారు. మండలంలో ఉన్నటువంటి 52 పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కు రెండు జతల దుస్తులు యూనిఫామ్స్ మండలంలో మూడు సెంటర్ల ద్వారా దుస్తులు తయారీ చేసి ప్రభుత్వం నియమించిన నిబంధనల ప్రకారం టీచింగ్ చార్జీలు తీసుకోవడం జరిగినది సంఘ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్, ఇంచార్జి తాసిల్దార్ లాలూ నాయక్, ఎంఈఓ రవి, ఎం పి ఓ బాణాల శ్రీనివాస్, ఏవో కృష్ణ సందీప్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రత్తయ్య, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, గోవిందు, మండల సమైక్య అధ్యక్షులు ఊటుకూరి మంజుల, కార్యదర్శి భానోత్ నాగమణి, కోశాధికారి ఉపేంద్ర మండలంలోని వివిధ గ్రామాల సంఘ బంధాల అధ్యక్షుడు వివోఏలు పాల్గొన్నారు

## విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్...



బడ్జెట్ సవరించి విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలి.

– ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి.లిలిలి

సూర్యాపేట జిల్లా 24 నిజం చెపుతా%శీ% న్యూస్ ::::

దేశ భవిష్యత్తుకు, దేశ అభివృద్ధికి దిక్సూచి అయిన విద్యారంగానికి కేవలం 125638 కోట్లు మాత్రమే కేటాయించి పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రం నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తీవ్ర అన్యాయం కు గురైంది. వికసిక్ భారత్ సబ్ కాసాత్ సబ్ కా వికాస్ బోగస్ నినాదంగా మారింది. విభజన హామీలలో భాగంగా తెలంగాణ కేటాయించాల్సిన ఐఐటీ, నిట్, ఐఐఐటి, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు బడ్జెట్లో చోటు దక్కలేదు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరు మంది ఎంపీలు అధికార పార్టీలో ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుంటే స్పందించకపోవడం సిగ్గుచేటు. విశ్వవిద్యాలయాల విద్యార్థులకు ఫెల్లోషిప్స్ అందించడానికి బడ్జెట్లో చోటు కల్పించకపోవడం యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ఏడాదికేడాది విద్యారంగానికి నిధుల కేటాయింపు తగ్గిస్తూ, నరేంద్ర మోడీ ప్రైవేట్, కార్పొరేట్, విదేశీ వ్యాపారలను ప్రోత్సహించడం కేంద్ర ప్రభుత్వంకు విద్యారంగం పైన ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుంది. తక్షణమే బడ్జెట్లో సవరించి విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయింపులు చేయాలి. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన విభజన హామీలు అమలు చేయాలి. నేడు ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ బడ్జెట్ పట్ల పిడిఎస్యు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తుంది. విద్యారంగంకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యారంగంపై జరిగిన అన్యాయం పై తెలంగాణ ఎంపీలు స్పందించి ప్రజల తరుపున పోరాడాలని తెలిపారు. నరేంద్రమోడీ విద్యార్థి వ్యతిరేక విధానాలను విరమించు కోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఉద్యమాభివందన లతో.......ఎర్ర అఖిల్ కుమార్ %ఞూఖ% రాష్ట్ర సహాయ కార్యదర్శి

## ఢిల్లీలో దీక్ష చేద్దామా ? నిధులు తెచ్చుడో లేక సచ్చుడో తేల్చుకుందాం

హైదరాబాద్:జులై 24

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా ఢిల్లీలో గొంతు వినిపిద్ధామని అసెంబ్లీ సాక్షిగా అధికార, ప్రతిపక్ష పార్టీలు సవాల్ చేసుకున్నాయి.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో దీక్ష చేయాలని.. అందుకు ప్రతిపక్ష పార్టీగా తాము కూడా మద్దతు ఇస్తామన్నారు కేటీఆర్. ఎన్ని రోజులైనా దీక్షకు సిద్ధమని, కేబినెట్ మంత్రుల చుట్టూ తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా కూర్చుంటామ న్నారు. ఢిల్లీలో దీక్ష చేద్దామంటూ కేటీఆర్ విరిసిన సవాల్కు సీఎం రేవంత్ రెడ్డి కూడా సై అన్నారు. దీక్షకు కేసీఆర్ కూడా రావాలని ప్రతిపక్ష నేతగా కేసీఆర్, సీఎంగా తాను దీక్షకు రెడీ అంటూ ప్రతి సవాల్ చేశారు సీఎం. రాష్ట్రానికి నిధులు తెచ్చుడో లేక సచ్చుడో ఢిల్లీలో తేల్చుకుందాం అన్నారు రేవంత్ రెడ్డి...

## గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించండి

సూర్యాపేట్ జులై 24 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

మౌలిక వసతులు కల్పించాలంటూ మంత్రికి వినతి

టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం లక్ష్మీ నివాస్

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు అలాగే వసతి గృహాలకు సొంతభవనాల నిర్మించాలని చాలా ప్రాంతాల్లో వసతి గృహ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, అంతేకాకుండా మౌలిక సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలా హాస్టల్లో టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బాలికల పాఠశాలల్లో కళాశాలలో గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలంటూ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ బుధవారం రవాణా మరియు వెనుకబడిన తరగతుల శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయం లో కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి ఆయన సనుకులంగా స్పందించారని తెలిపారు.%ఋూూ% రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్

## ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలి



పార్వతీపురం, జూలై 24(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అవసరమైన సంపదను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతాలలో పశుసంపద అధికంగా ఉంది, ప్రకృతి వ్యవసాయం పండించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు, ప్రకృతి వ్యవసాయం సాగుకు సానుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఎరువులు, రసాయనక మందులు వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం పండించే విధంగా కృషి చేయాలన్నారు. ఏ రకమైన ఎరువులు, రసాయనక మందులు వాడుకుండా ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటల ఉపయోగాలను ప్రజలకు తెలియాలన్నారు. కరపత్రాలు, పుస్తకాలు, వీడియోలు ద్వారా ప్రకృతి వ్యవసాయం సాగును పెంచేందుకు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. చిరుధన్యాలు సాగు, ఉపయోగం కూడా ప్రచారం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆర్గానిక్ స్టాల్స్, ప్రాసెసింగ్ యూనిట్స్, ఎఫ్ బి ఎ ఉత్పత్తుల స్టాల్స్ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఉండాలని ఆయన అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వం స్థలాల్లో కిచెన్ గార్డెన్ సాగుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఐరన్ సమృద్ధిగా ఉన్న పంటలను సాగు చేయాలన్నారు. కౌలు రైతుల రుణ దరఖాస్తు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైతు సమస్యలను తీర్చడానికి వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా వర్షా కాలానికి తగ్గట్టుగా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వై సత్యం నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ఇన్ ఛార్జ్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాధాకృష్ణ, నాబార్డ్ డి డి ఏం దినేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు, ఎన్జిఓ ప్రతినిధులు, ఏ పి సి ఎన్ ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆగడాలను అరికట్టండి



ఆడపిల్లలపై వేధింపులు, కుర్రకారు ర్యాష్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోండి

గంజాయి, నాటుసారా, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించండి

ప్రమాదపుటంచున ఉన్న వంతెనలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీని కోరిన జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు

పార్వతీపురం జూలై 24,నిజం చెపుతాం ప్రతినిధి: జిల్లాలో ఆకతాయిల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్రఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డిని బుధవారం వారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు, కళాశాలల వద్ద కొందరు ఆకతాయలు ఆడపిల్లల పట్ల వేధింపులకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టాలని కోరారు. మాయ మాటలు చెప్పి వారిని తీసుకుపోయి తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారన్నారు. ఈ విషయమై ఆయా పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కొంతమంది ఆకతాయిలు ద్విచక్ర వాహనాలతో పట్టణ మెయిన్ రోడ్డు లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. జిల్లాలో గంజాయి, నాటు సారా రవాణా, అమ్మకాలను నియంత్రించాలని కోరారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలన్నారు. అధికలోడు, అధిక స్పీడ్ తో ప్రయాణిస్తున్న ఆటోలు, లారీలు, జీపులపై చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ పాంట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తగు భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. పార్వతీపురం జిల్లాలోని కోటిపాము, సీతానగరం, పారాది వంతెనలు ప్రమాదస్థితికి చేరుకున్నాయని, వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి మాట్లాడుతూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## స్లం ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలి. సిపిఎం.



పోడూరు జులై 24,నిజం న్యూస్ ప్రతినిధి.స్లమ్ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేసారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు సి పి ఎం పార్టీ బృందం మండలం లో పలు గ్రామాలో బుధవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మండలకార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్య కొన్నిరోజులుగా కురిసిన వర్షాలు వల్ల నీరు నిలిచి పోయిందన్నారు. పోడూరు, పండితవిల్లూరు పెనుమదం,గుమ్ములూరు, మట్టపర్రు గ్రామాలో ఇంకా పలు గ్రామాలో పల్లెవాడలో నీరు నిలిసిపోవటంవల్ల దోమలు పెరిగి డెంగ్యూ మలేరియా వంటి ప్రణాంతక రోగాలు సోకే ప్రమాదం ఉందన్నారు. వెంటనే దళిత బి సి ఏరియాలో బ్లీచింగ్ చల్లాలని కోరారు. లేకుంటే ఎవరైనా అనారోగ్యం పాలైతే అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమం మండల నాయకులు రాపాక వేంకటేశులు, కౌరు శ్రీనివాస్, జి. క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



రామగుండం జులై 24, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని,తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారవు పుట్టినరోజు సందర్భంగా.. ఈ రోజు అంతర్గాం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో.. జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతినాయక్ మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐటి పురపాలక శాఖ మాత్యులు కేటి రామన్న అని అన్నారు. ఐటీ పురపాలక శాఖలను నిర్వహిస్తూ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఐటీలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించిన తనది అని అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న నేటి పాలకులు రైతు వ్యతిరేక నిరుద్యోగ మరియు కార్మికుల వ్యతిరేక ప్రభుత్వంగా అనతికాలంలో ముద్రపడిందని,ఈ ప్రభుత్వాన్ని తిరిగి ఇంటికి పంపించే బాధ్యతను భవిష్యత్తులో కేటి రామన్న తీసుకుంటారని భవిష్యత్తు అంతా బిఆర్ఎస్ పార్టీదే అని అన్నారు.ఆనాటి ఉద్యమ తరహాలో రాబోయే కాలంలో కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమ పోరాటానికి రాష్ట్ర యువత సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఓల్లెపు మల్లయ్య, తిరుపతి, ఎత్తరి సారయ్య ,ముద్దంగుల సమ్మయ్య ,బానోతు వినోద్ ,లోకిని వెంకటేష్, బానోత్ పవన్ ,నాగమల్లు కుమార్, బానోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు సిర్వాంచ బ్రిడ్జ్ మరియు అర్జున్ గుట్ట ఫెర్రి పాయింట్ ను సందర్శించి ప్రాణహిత వరద ఉధృతి పరిశీలించిన సీపీ



**- భారీ వర్షాల వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

రామగుండం జులై 24, నిజం న్యూస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత,గోదావరి వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) ఆదేశించారు. మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించి ప్రాణహీత వరద ఉధృతి ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రాణహిత వరదల వలన తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించి పరివాహక ప్రాంత చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయి. ఎలాంటి అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు తెలుసుకోవడం కోసం ఈ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు.వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు,ఒక వాటర్ బోటు,వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.భారీ వర్షాల,వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. అత్యవసరమయితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని,జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తదితరులు ఉన్నారు.

## దేశ బడ్జెట్లో రాష్టానికి తీరని అన్యాయం



రామగుండం జూలై 24, నిజం న్యూస్.దేశ బడ్జెట్ లో రాష్ట్రానికి తీరని అన్యాయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సాయికుమార్ అన్నారు. విభజన హామీలు మార్చిన కేంద్రం బీజేపీ సర్కార్ ఈ బడ్జెట్ కేవలము బీజేపీ రాజకీయ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకే పెద్దపీట వేశారు. కేంద్రప్రభుత్వం 2024బి2025 సంవత్సరానికి గాను, ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణా రాష్ట్రానికి మొండి చే ం ు ు చ ా ఎ డ ం తగదని,రాష్ట్రాలపై కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి తప్ప కక్ష సాధింపు చర్యలు సరైనవి కావని, గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో.. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణా ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మీ బడ్జెట్ ఉండటం నిజంగా శోచనీయం అన్నారు. తెలంగాణ కి మీరు ఇచ్చింది గుండు సున్నా.పక్క రాష్ట్రాలకు బంగారు పళ్ళెంలో నిధులను కేటాయించి, తెలంగాణాపై మాత్రం సవతిప్రేమ చూపడం తగదన్నారు.భారతీయజనతా పార్టీ చేసిన దుస్సంస్కారానికి బదులుగా త్వరలో రాష్ట్రంలో జరగనున్న సంస్థాగత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి

- బకాయిల్లో విద్యారంగం
- రియంబర్స్ కు స్పందన కరువు
- ప్రభుత్వాలు మారిన మారని విద్యారంగం వ్యవస్థ
- రియంబర్స్మెంట్ ఫీజులు రాక అవస్థకు గురవుతున్న విద్యార్థులు
- ఇబ్బంది పడుతున్న సుమారు 16 లక్షల మంది విద్యార్థులు
- కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజుల వసూళ్లు
- ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదు
- ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువులకి మధ్యలోనే స్వస్తి చెబుతున్నారు
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.





మహబూబాబాద్ బ్యూరో జులై 24 ( నిజం న్యూస్):ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో అందించడం లేదు. 8 ఏళ్లుగా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు 8213.57 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఫీజు రియాబర్స్మెంట్ పై ఆశలు పెట్టుకుని ప్రైవేట్ కాలేజీలలో చేరుతున్న విద్యార్థులకు చుక్కే ధారవుతోంది. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు వారిని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. డిగ్రీ ఇంటర్ అయిపోయిన విద్యార్థులకు మొత్తం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నాయి. ఈక్రమంలో ఫీజులు కట్టలేక కొందరు అర్ధాంతరంగా చదువు మానేస్తుంటే మరికొందరు అప్పులు చేసి ఎలాగో అలా కట్టేస్తున్నారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొర నిధులు టీచర్ల సరిపోవడం లేదు. ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కలసి ఎనిమి దేళ్లగా 8214.57 కోట్లు బకాయిలు ఉండటం వలన విద్యారంగం పట్ల ఈ ప్రభుత్వం మీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. సంవత్సరాల వారిగా చూస్తే 2018-19 సంవత్సరానికి (270)కోట్లు, 2019.20, (300) కోట్లు, 2020.21, (1,872) కోట్లు, 2021 22(2,150) కోట్లు 2022.23,(1,811) కో ట్లు, 2023.24.(1811)కోట్లు వరకు పెండింగ్ లో ఉన్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలల్లో రూపాయలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. 2023 2024 లో నూతన ప్రభుత్వం విద్యారంగానికి రూ21877 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అంటే అస్తవ్యస్త ఉన్న ప్రభుత్వ విద్యారంగానికి ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. అసలు కేటాయించిన నిధులలో ఎన్ని విడుదల చేస్తారన్నది ఒక సందేశమైతే వచ్చేయడాది ఫీజు రియంబర్స్మెంట్ సర్దుబాటు చేస్తారన్నది మరో సందేశం. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను మూడు నెలలకు ఒకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా గత ప్రభుత్వం మార్గదర్శకాలను తీసుకొచ్చింది. దాని ప్రకారం విద్య సంవత్సరం ప్రారంభంలో 25% మధ్యలో 50 శాతం చివర్లో 25% ఇస్తామని పేర్కొంది. కానీ ఈ విధానాన్ని పాటించడం లేదు. ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపులలో భాగంగా ఆయా కళాశాలలకు ప్రభుత్వం ఏడాది క్రితం నిర్దేశిత మొత్తాలతో టోకెన్లను జారీ చేసింది కానీ ఇంతవరకు ఈ కొత్త ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయలేదు ఫలితంగా రాష్ట్రంలో సుమారు 16 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో తాము కళాశాలలను నిర్వహించలేక పోతున్నామని యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదని చెబుతున్నాయి. దీంతో కొందరు విద్యార్థులు చదువులకి మధ్యలోనే స్వస్తి చెపుతున్నారు. ఫీజ్ రెగ్యులర్జ్ కమిటీ ప్రతి మూడేళ్లకు ఒకసారి ప్రతి విద్యా కోర్సులతోపాటు ఇతర కోర్సులకు ఫీజు పెంచుతుంది కానీ ఈ సర్కారు మాత్రం ఆ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు పెంచడం లేదు. విద్యరంగానికి 30% బడ్జెట్ను కేటాయించాలి పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి భాను దేవేందర్ అన్నారు. స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేసి విద్యారంగానికి 30 % శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్‌కు మతి భ్రమించింది

**- కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్**



రామగుండం జులై 24, నిజం న్యూస్.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం,పాల్గొన్న బొంతల రాజేష్ (నగర కాంగ్రెస్ అధ్యక్షులు), కార్పొరేటర్ మహంకాళి స్వామి గారు,తిప్పారపు శ్రీనివాస్(పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నిన్న(సోమవారం) నిర్వహించిన మీడియా సమావేశంలో.. మతిభ్రమించినట్లు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి మతి భ్రమించింది. పది సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ రైతులు తీసుకున్న ఋణాన్ని మాఫి చేస్తానని 20,25,50వెలు దఫాలుగా ఇస్తే రైతులు తీసుకున్న రుణానికి కేవలం వడ్డీకే సరిపోయిందని వ్యాఖ్యానించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.వారి కుటుంబంలో విషాదం ఘటనలు చోటు చేసుకున్ వి.కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో చెసిన డిక్లరేషన్ ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని నెల రోజుల ముందుగానే రుణమాఫీ చేయడంతో టీఆర్ఎస్ నాయకులకు పిచ్చి లేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కార్పొరేటర్ మహంకాళి స్వామి ఎద్దేవ చేశారు. రైతుల వద్దకు వెళ్లి మీ టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ,మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చేసిన రుణమాఫీ పై రైతుల వద్దకు వెళ్లి మాట్లాడు తెలుస్తది వాళ్ళు తగిన బుద్ధి చెప్తారన్నారు. రామగుండం నియోజకవర్గానికి 2018లో ఎలక్షన్స్ సందర్భంగా వచ్చిన కేసీఆర్ నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రకటించారు. ప్రకటించిన పది సంవత్సరాలు మిరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక్కసారి అయినా నిరుద్యోగ భృతి గురించి మాట్లాడినవా చందర్%%% కెసిఆర్, కేటీఆర్ లతో కలిసి ఫోటోలకు పోజులకు పరిమితమైన నువ్వు నిరుద్యోగ భృతి గురించి ఏనాడైనా మాట్లాడినవా అని మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించిన కార్పొరేటర్ మహంకాళి స్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నాలుగు నెలల్లోనే ఐదు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టితే జీవించుకోలేక, మతిపోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మాజీ చందర్. జెన్ కో ను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయాలని మాట్లాడుతున్నావ్ పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నప్పుడు గుడ్డు గాడిద పండ్లు తోమ పోయినవా అని ఎద్దెవ చేశారు మహంకాళి స్వామి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదె. తెలంగాణ రాష్ట్రానికి ఇండస్ట్రీస్ తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్న మంత్రివర్యులు శ్రీధర్ బాబు. రామగుండం నియోజకవర్గం లో పాలకుర్తి, అంతర్గాం మండల గ్రామాలలో రైతుల వద్దకు వెళ్లి రుణమాఫీ అందిందా లేదా అని అడిగి తెలుసుకుంటున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఎద్దైన తప్పిదం వల్ల ఋణమాఫీ కాకపోతే నేరుగా నా దృష్టికి తీసుకురండి అని రైతులకు భరోసా ఇస్తూ ఏ ఒక్క రైతుకు కూడా ఏ కారణం చేతను రుణమాఫీ ఆపొద్దు ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని ఆదేశాలు జారీచేసిన రామగుండం ఎమ్మెల్యే. పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నప్పుడు చాతకాక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత మీ మీ టిఆర్ఎస్ పార్టీదె.మా కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాధారణ ఆరోపణలు చేస్తే ఊరుకోము ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కార్మిక సంఘం నాయకులు మిరియాల రాజిరెడ్డి సింగరేణి నిధులు 1500 కోట్లు తరలించినప్పుడు యెడ పోయినవ్ అప్పుడు సోయి లేదా నీకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడి నైతిక హక్కు నీకు లేదన్న కార్పొరేటర్ మహంకాళి స్వామి. ఈ సమావేశంలో మహంకాళి స్వామి తో పాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాం చెరువు మత్తడి ఎత్తును పెంచడం అక్రమం

**ఆవలి వైపు ఉన్న పట్టా భూములు ప్లాట్లు మునిగిపోవాలని ఒక "పత్రికా విలేఖరి" కుట్రపూరితంగా వ్యవహరి స్తున్నారు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణం లోని "నిజాం చెరువు మత్తడి ఎత్తును "అక్రమం"గా పెంచి", ఆతర్వాత అవతలివైపు ఉన్న పట్టాభూములలోని భూములు,ప్లాట్ లు మునిగి పోవాలని ఒక "పత్రికా విలేఖరి''తోబాటుకొందరువ్యక్తులు''కుట్రపూరితం''గా వ్యవహరిస్తున్నారు."ముస్లింల పట్టాభూములలో ముస్లింల పేద అమ్మాయిల పెళ్ళిళ్ళ కొరకు ఉచితంగా ఇవ్వడానికి"షాదీఖాన" నిర్మాణంచేయాలనుకుంటూవుంటే, "కొంత భూమి,లేదా డబ్బులు డిమాండ్" చేయడంతో ఇవ్వనందున, అవతలి వైపు ఉన్న భూములు మునిగి పోవాలని"ఇప్పటికే అక్రమంగా ఎత్తుపెంచిన మత్తడి పై మళ్ళీ నిన్న రాత్రిఇసుక బస్తాలు వేసి, బస్తాలు కనపడకుండా, వాటిపై గుర్రపు డెక్క తో కప్పిఉంచారు.ఇలా చేయడం వల్లనీరుప్రవహించక,అవతలివైపుభూములుమునిగితే,"చెరువు శిఖం"అంటూ "బ్లాక్ మెయిల్"చేసి, డబ్బులు వసూలు చేయాలని, ఒక "విలేఖరి"తో బాటు కొందరి ఆలోచన.కానీ, ఇలా చేయడం వల్ల"భవాని నగర్ తండా మునిగే ప్రమాదం ఉంది". ముఖ్యంగా "భవాని నగర్ తండాలోని "ప్రాథమిక పాఠశాల" దగ్గర నీళ్లు నిలిచి, అందులోచదువుకుంటున్న"చిన్నపిల్లలు" తెలియకుండా ఆడుకుంటూ,మునిగిపోయేప్రమాదంఉంది.ఈవిషయమై"మహబూబాబాద్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మిరెడ్డి" కి తెలియజేయడం జరిగింది. ఇలా చేసిన వారిపై ఇరిగేషన్ శాఖ వారు పోలీసు శాఖలో ఫిర్యాదు చేసి, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరుచున్నాను.మహబూబాబాద్ జూనియర్ కాలేజ్ గేటు ముందు, అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఉన్న కాలువ నుండి ప్రవహించి నిజాం చెరువుకులోకి వెళ్లే "కాలువ"ను "నిజం చెరువు దగ్గర గత ఎండాకాలంలో కొందరు ఉద్దేశపూర్వకంగా" పూడ్చి చేయడం జరిగినది. దీనివల్ల 'నిజాం చెరువు"లోకి ప్రవేశించే నీళ్లు పోలీస్ క్వార్టర్స్ లో అలాగే భవాని నగర్ తండాలో ఉన్న "ప్రాథమిక పాఠశాలదగ్గర "నీళ్లు ఆగే పరిస్థితి ఉంది. దీనివల్ల పాఠశాలలో చదువుకున్న పిల్లలకు ప్రమాదం సంభవించే అవకాశం వుంది. ఆ కాలువ లోని పూడికను తక్షణం యుద్ధప్రాతిపదికనతీయాలని, భారీ వర్షాలు వచ్చినచొ పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది.ఈ విషయమై గతం లోకూడా మేము చాలా సార్లు 'ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది."అయినప్పటికీ నిర్లక్ష్యం తో ఇంతవరకు ఆ "కాలువపూడిక"తీయలేదు.దీనివల్ల చెరువు లోకి ప్రవహించే నీళ్లు అక్కడే నిలిచి, భవాని నగర్ తండా "ప్రాథమిక పాఠశాల,పోలీస్ క్వార్టర్స్ వెనుక భాగం,అలాగే భవాని నగర్ తండాలో కొంత భాగంమునిగే ప్రమాదం ఉంది. ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన ఈ కుట్ర దారులు, నిర్లక్ష్యం వహిస్తున్న "ఇరిగేషన్ శాఖ" వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేస్తున్నాము.ఈ విషయమై జిల్లా కలెక్టర్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## ఉద్యానవన శాఖలపై సమీక్ష

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజ న్యూస్) మహబూబాబాద్కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వ్యవసాయ, ఉద్యానవన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వర్షాకాలం సీజన్లో రైతులకు ఎరువులు, విత్తనాలు ఇబ్బంది లేకుండాచర్యలుతీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు,జిల్లాలోని (398) ఎరువుల దుకాణాలలో లక్ష్యాలకు అనుగుణంగా ఎరువులను సిద్ధంగా ఉంచుకోవాలని నిత్యం ఎరువుల స్టాక్ తనిఖీ చేయాలని, ఆన్లైన్ (ఐఎఫ్ఎంఎస్) పోర్టల్ ద్వారా ఎరువులను పంపిణీ చేయాలన్నారు,ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంట వెంటనే పరిష్కరించాలని సంబంధిత బ్యాంకు, సహకార, రెవెన్యూ, అధికారులను సమన్వయ పరుస్తూ రైతు రుణమాఫీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు,జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్దేశించిన జిల్లా లక్ష్యం 4 వేల ఎకరాలు కాగా, ఇప్పటివరకు 630 ఎకరాలు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను వెంటవెంటనే పూర్తి చేయాలని పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అధిక లాభాలు వస్తాయని, అందుకుగాను రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు, జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని లాభాలు వచ్చే పంటల వైపు ముగ్గు చూపే విధంగా చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు,ప్రతినిత్యం ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని తద్వారా నకిలీ ఎరువులు, విత్తనాలు, ఉత్పత్తి కాకుండా ఉంటుందన్నారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అభిమన్యుడు, ఉద్యానవన శాఖ అధికారి జి. మారియన్న, ఉద్యానవన వ్యవసాయ శాఖలఅధికారులుపాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసులు త్వరితగతిన ఛాలెంజ్ గా తీసుకోని డిటెక్ట్ చేయాలి

**- శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వనికి అవకాశం ఇవ్వొద్దు**

రామగుండం జూలై 24, నిజం న్యూస్.ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యుఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్ సి/ఎస్ టీ యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పి ఓ సీ ఎస్ ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు, పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో పారదర్శకత






పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, బీసీలు, సస్పెక్ట్ షీట్లు ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సిసిఎస్పి ఎసిపి వెంకటస్వామి ,పెద్దపల్లి జోన్ సీఐ లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రుణమాఫీ పథకంపై సమీక్ష, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, జూలై 24, (నిజం న్యూస్). మహబూబా బాద్ లోని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బుధవారం బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో 27వేల 652 మంది రైతు కుటుంబాలకు, రూ,156, కోట్ల 2 లక్షల 60 వెలు రైతు రుణమాఫీ నిధులు మంజూరు అయ్యాయని, నిన్నటి వరకు (3316) మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ డబ్బులు 20 కోట్ల 39 లక్షల 72 వెలు రైతుల సేవింగ్ అకౌంట్ లోకి జమ అయ్యాయని ఆయన తెలిపారు,రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకులవారీగా వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే విడుదల చేయుటకు ఆదేశాలు జారీ చేశారు, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు , తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు, మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు, డిసిసిబి (సహకార) సంఘాలు ఖమ్మం, వరంగల్ అధికారులు వారి యొక్క బ్రాంచ్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి రైతులకు రుణమాఫీ నిధులు మంజూరు చేయాలన్నారు,రుణమాఫీ పథకం అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి కె అభిమన్యుడు, లీడ్ బ్యాంక్ డిస్టిక్ మేనేజర్ మూర్తి, వ్యవసాయ సహకార, శాఖ అధికారులు, బ్యాంకర్లు తదితరులు ఉన్నారు.

## ప్రమాదాల నివారణకు సహకరించండి



రామగుండం జూలై 24, నిజం న్యూస్. తేదీ:24-7-2024 బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా .. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేరుకునే సందర్భ%శీ%లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నటువంటి సందర్భ%శీ%లో.. కేవలం రామగుండం నియోజకవర్గం లోనే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్ర మంతట కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను స్క్రాప్ కు పంపి%శీ%చి, ఫిట్నెస్ తో ఉన్న బస్సులను మాత్రమే రోడ్లపై తిప్పాలి. తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కొంత అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది.అలాగే ఉచిత ప్రయాణం మహిళలకు ఆర్టీసీ బస్సులలో కల్పించిన సందర్భ%శీ%లో బస్సులన్నీ కిటకిట లాడుతున్నాయని, గతంలో కంటే నేడు ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగినదని ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆయా రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని అదేవిధంగా ప్రైవేటు విద్యా సంస్థలకు సంబంధించిన స్కూల్స్ కాలేజీ బస్సులకు సరైన ధ్రువపత్రాలు ఉంటేనే రోడ్లపై తిరగనివ్వాలని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జీవనోపాధి కోసం ఆటో నడిపించుకునే వారిని ఇబ్బంది పెట్టే కంటే ,బడా సంస్థలకు సంబంధించిన బస్సులపై దృష్టి పెట్టడం వలన విద్యార్థులను ప్రమాదాల భారి నుండి కాపాడినట్లు అవుతుందని సభాపతి పక్షంలో రవాణా శాఖ మంత్రికి ఈ సందర్భంగా.. తెలియజేయడం జరిగినది. అదేవిధంగా అభివృద్ధిలో కుంటుపడిన రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే బిపవర్ హౌస్ విద్యుత్ కేంద్రంతో పాటు, పలు పరిశ్రమలు నెలకొల్పాలని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పలు విషయాలపై ప్రసంగించడం జరిగినది.సరైన ధ్రువపత్రాలు ఉంటేనే రోడ్లపై తిరగనివ్వాలని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జీవనోపాధి కోసం ఆటో నడిపించుకునే వారిని ఇబ్బంది పెట్టే కంటే, బడా సంస్థలకు సంబంధించిన బస్సులపై దృష్టి పెట్టడం వలన విద్యార్థులను ప్రమాదాల భారి నుండి కాపాడినట్లు అవుతుందని సభాపతి పక్షంలో రవాణా శాఖ మంత్రికి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా అభివృద్ధిలో కుంటుపడిన రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే బిపవర్ హౌస్ విద్యుత్ కేంద్రంతో పాటు పలు పరిశ్రమలు నెలకొల్పాలని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పలు విషయాలపై ప్రసంగించడం జరిగినది.

## దళిత గిరిజనుల ఉద్యమాలకు స్ఫూర్తిదాత గుగులోత్ కిషన్ నాయక్ కు ఘన సత్కారం




**- టియుడబ్ల్యుజే (ఐజెయు) చిత్త నూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో అభినందనలు.**

కురవి,నిజంచెపుతాం,జూలై, 24:టియుడబ్ల్యుజే (ఐజెయు) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక ఉద్యమ నేత గూగులోతు కిషన్ నాయక్ కు నివాసం లో ఘన సత్కారం చేసి అభినందనలు తెలిపినారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..గత నాలుగు దశాబ్దాలుగా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.మారుమూల గ్రామాలలో తండాలలో చైతన్య పరుస్తూ పేదలకు చేయూతనిస్తూ,మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ లా స్ఫూర్తితో అనేక సామాజిక కార్యక్రమాలు చేసిన వ్యక్తి అన్ని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో అనేక అధికారులతో ప్రజాప్రతినిధులతో సామాజిక ఉద్యమకారులతో మన్ననలు పొంది ప్రశంసలు పొందుతూ నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి,జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల శ్రీనివాస్,కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్,జిల్లా నాయకులు మలిశెట్టి వేణు తో పాటు కెవిపిఎస్ గిరిజన సంఘం నాయకులు దుడ్డేల రామ్మూర్తి హేమ నాయక్,పాల్గొని కిషన్ నాయక్ సేవలను కొనియాడారు.వారికి వారి నివాసంలో అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం

**- పసునూరి వేణుగోపాల్( సల్మాన్ )**



వరంగల్ ప్రతినిధి జూలై 24 నిజం న్యూస్ వరంగల్ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కుర్చీ బచావో బడ్జెట్ తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేకపోవడం బాధాకరమని గత పదేళ్లలో బిజెపి తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని నిర్మల్ సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరోసారి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించారని ప్రతిసారిలాగే ఈసారి కూడా కేంద్రం తెలంగాణ పట్ల వివేక్ష కొనసాగించిందని అన్నారు తెలంగాణ ప్రజలకు బిజెపి మంత్రులు, కిషన్ రెడ్డి బండి సంజయ్ లతో పాటు ఇక్కడ గెలిచిన బిజెపి ఎంపీలు సమాధానం చెప్పవలసిన అవసరము ఉందని పార్లమెంటులో తెలంగాణ బిజెపి ఎంపీలు ఉండి కూడా ఏమి మాట్లాడలేకపోయారని పేరుకు మాత్రమే కేంద్ర మినిస్టర్లని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కాదు గుండు సున్న బడ్జెట్ అని ఇప్పటికైనా బిజెపి కేంద్ర మినిస్టర్లు స్పందించి నరేంద్ర మోడీతో మాట్లాడి తెలంగాణకు బడ్జెట్ వచ్చేలా ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి మోడీకి ఆదాని అంబానీ ల మీద ఉన్న ప్రేమ తెలంగాణపై లేదనడానికి ఇదే నిదర్శనం అని మూడుసార్ల అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) అన్నారు

## కురవి బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు.**




కురవి,నిజంచెపుతాం,జూలై, 24:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ...కురవి మండల కేంద్రంలోని బస్టాండ్ లో అనేక సమస్యలు ఉన్నా కూడా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.నిన్న, మొన్న కురిసిన వర్షానికి బస్టాండ్ బురదమయంగా మారిపోయి కొన్ని బస్సులు కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులకు గురికాల్సిన పరిస్థితి ఏర్పడ్డది.కావున విద్యార్థులు,స్కూళ్లకు,కాలేజీలకి పోయే సందర్భంలో విద్యార్థులు మరియు సామాన్య ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మరియు బస్సులు గుడిసెంటర్లో ఆగడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి,ట్రాఫిక్కు అంతరాయం జరుగుతున్నది.కావున నూతన బస్టాండ్ కు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతమైన పరిష్కారం చేయవలసిందిగా అధికారులను కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్, వినయ్,ప్రవీణ్,రవీందర్,అనిల్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న**




మంగపేట జూలై 24 (నిజం న్యూస్) మాజీ మంత్రి ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ములుగు జిల్లా ఏరియా హాస్పిటల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పేషెంట్లతో కేక్ కటింగ్ చేసి అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ కేటీఆర్ ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నోన్నో జరుపుకోవాలని అదేవిధంగా కేటీఆర్ సేవలు ఐటి రంగంలో మరువలేనివి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా ములుగు డిస్ట్రిక్ట్ నాజర్ ఖాన్ నాయకులు గుండారపు రాజు రాజేందర్ రిటైర్డ్ ఆర్మీ అన్నారపు నాగార్జున చంటి పాడియా గణేష్ పవన్ వేణు శ్రీకాంత్ మహేష్ సురేష్ కమలేష్ రవి సూరిబాబు వరుణ్ తేజ్ బాలు వినాయక్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై, 24(నిజం న్యూస్ ) నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ %ౘ% కేక్ కట్ చేసి న కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి , క్లస్టర్ బాధ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మా ప్రసాద్ ఎండి పాషా దేవోజు తిరుమల సదానందం గందె రజిత చంద్రమౌళి పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్ పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి వార్డ్ అధ్యక్షులు సంపంగి సాలయ్య బీరం నాగిరెడ్డి ,రావుల సతీష్, దొంగల సురేష్, బాబు, పెరమాండ్ల రవి ,నాయిని వేణు నరేందర్ ,రచ్చ రఘు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్ ,పార్టీ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి పట్టణ నాయకులు చుక్క అనిల్, తోట సుదర్శన్, దొమ్మటి సంతోష్, ఐలయ్య, మోడం రామకృష్ణ, సుందరగిరి క్రాంతి, సోషల్ మీడియా బాధ్యులు నల్ల రవీందర్, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్, యూత్ నాయకులు కమల్ సందీప్, నాగరాజ్ ,అనిల్, అనంతరెడ్డి, తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకను జరుపుకోవడం జరిగింది..

## కేంద్ర బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సిపిఐ నాయకులు..



**- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి తీవ్ర అన్యాయం..**

తొర్రూరు జూలై 24(నిజం న్యూస్) తొర్రూరు మహాత్మా గాంధీ సెంటర్లో లోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని బడ్జెట్ పత్రాలను తగలపెట్టి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి.. సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు వుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించలేదు అని అన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వ్యవసారంగానికి,విద్యారంగానికి, పరిశ్రమలకు, ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానికి,ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం పైన అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలు చేయాలని కోరారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పైన చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, వెంకన్న, యాకయ్య, చంద్రయ్య, వీరన్న, మల్లయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు బీమా చేయించుకోవాలి

**- అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రమ్య.**



కురవి,నిజంచెవుతాం,జులై 24:కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ లో రైతులు ప్రతి రైతు భీమా చేయించుకోవాలని అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రమ్య విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో రైతులు అజ్మీర లక్కు,కోడి రామకృష్ణ బేగావత్ బాలాజీ,కటకం నిరంజన్,రడం వీరన్న, మాధ మల్లయ్య, రైతులందరూ పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ ఎదుట లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా

రామగుండం జూన్ 24, నిజం న్యూస్.ఆర్.ఎఫ్.సి.ఎల్ కంపెనీ లోడింగ్ విషయంలో గోదావరిఖని ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు తంగెడ పాండు రంగా రావు, ప్రధానకార్యదర్శి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంతోష్ రావు ఆధ్వర్యంలో.. బుధవారం రోజున ఉదయం కంపెనీ ఎదుట లారీ యజమానులు, డ్రైవర్లు ,క్లీనర్లు మరియు సమీప ప్రభావిత గ్రామ ప్రజలతో కలిసి మహా దర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, గారు మాట్లాడుతూ..ఆర్.ఎఫ్ సి ఎల్ కంపెనీ లారీ యజమానుల పట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తూ,కంపెనీలో ఉత్పత్తి అయిన యూరియాను కేవలం వ్యాగన్ల ద్వారానే సరఫరా చేస్తున్నదని, కంపెనీ పునర్నిర్మాణం కోసం ఇక్కడి స్థానిక నాయకులు, సమీప గ్రామ ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో కష్టనష్టాలను, త్యాగాలను ఓర్చుకుంటే,నేడు కనీసం కంపెనీ మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని,గోదావరిఖని ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దాదాపుగా 800 మంది లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు మరియు పరోక్షంగా దాదాపుగా 5,000మంది కేవలం లోడింగు పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, ఆర్.ఎఫ్.సి.ఎల్ కంపెనీ ప్రారంభమైందంటే తమకు లోడింగ్ దొరుకుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన మాకు కంపెనీ అధికారుల తప్పుడు, అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధి కరువవుతుందని, బాధతో,ఆవేదనతో నేడు తమ ప్రధాన న్యాయమైన డిమాండ్లు అయిన రోడ్డు మార్గం ద్వారా లారీలలో కంపెనీలో ఉత్పత్తి అయిన యూరియాను సరఫరా చేయించాలని,టెండర్ల విషయంలో స్థానిక రోడ్డు రవాణా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అదేవిధంగా ఉత్పత్తి అయిన



యూరియాను వ్యాగన్ల ద్వారా కోటా తగ్గించి లారీల ద్వారా రవాణాను పెంచేలా చేయాలనీధర్నా చేస్తున్నామని ఇకనైనా కంపెనీ అధికారులు తమ నిర్ణయాలను మార్చుకొని ఇక్కడ స్థానిక లారీల ద్వారానే ఉత్పత్తి అయిన యూరియాను రవాణా చేయడానికి అవకాశం కల్పించాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని పత్రికాముఖంగా కోరడం జరిగింది.ఈ న్యాయమైన ధర్నాకు గోదావరిఖని ఏరియా డ్రైవర్ల సంఘం, మెకానిక్ల సంఘం, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి, పాల్గొనడం జరిగిందని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో లారీ



యజమానుల సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి బాబురావు, కోశాధికారి నరసింహారెడ్డి,ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శి మురళి, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్,డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు బొట్టు రవి గార్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు మరియు సమీప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సఫాయి అన్నావో, బిమారీ భగావోలిపరిశుభ్రతను పాటించండి.. వ్యాధులను తరిమికొట్టండి



**- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**
**- కమిషనర్ పి. శాంతి కుమార్**

తొర్రూర్ జులై 24(నిజం న్యూస్)తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కమిషనర్ సంయుక్తంగా మాట్లాడుతూ కుక్క కాటు నివారణ మార్గాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఇప్పటికే ప్రతి వార్డ్ యందు కాలువల యందు దోమల నివారణకు స్ప్రే చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే ప్రోగ్రామ్స్ నిర్వహించాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది మరియు స్వచ్ఛ వాలంటీర్ల చుట్టుపక్క పరిసరాలు శుభ్రపరుస్తూ మరియు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తూ సీజనల్ వ్యాధుల దరిచేరకుండా పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కుక్కల నివారణకు బ్లూ క్రాస్ వారితో సమావేశం నిర్వహించి గల నివారణకు తగు సలహాలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. గజా నందు. గుగులోత్ శంకర్. సునీత జై సింగ్. పేర్ల యమునా జంపా.మున్సిపల్ ఏఈ రంజిత్. మెడికల్ ఆఫీసర్ జ్వలిత. సిడిపిఓ మంజుల. మేనేజర్ కట్టస్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. డి ఎం సి విజయ. వార్డ్ ఆఫీసర్లు. ఆర్పీలు. అంగన్వాడీలు.ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ కే.గాంధీ నాయక్**



స్టేట్ బ్యూరో జూలై 24 (నిజం న్యూస్)(%వాఎ% నగర్ నియోజకవర్గం ) కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్,అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

## కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్ పక్కనేది జూలై 24 నిజం న్యూస్ తెలంగాణ మాజీ మంత్రివర్యులు వర్కింగ్ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు హైదరాబాదులో కలిసి పుష్ప గుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మాజీ శాసనసభ్యులు చాలా ధర్మారెడ్డి



## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ ప్రతినిధి జూలై 24 నిజం న్యూస్ పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి హాస్టల్లోని వంటశాల గది సందర్శించి వంటల గురించి భోజనం మార్నింగ్ టిఫిన్స్ స్నాక్స్ విద్యార్థులకు సంబంధించిన భోజనం ఇతర సౌకర్యాలపై నూనె మెనులో చికెన్ కర్రీ ఉందా మరియు ఒక్క నమూనా పరీక్ష కోసం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ను పంపాలి అన్నారు.భోజన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాలు ను పరిశీలించారు డైనింగ్ హాలులో ఉన్నటువంటి సౌకర్యాల ను పరిశీలించారు. రాత్రివేళ సమయంలో విద్యార్థుల భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ఆవరణంలో ఏమైనా పాములు లేదా తేలు క్రిమ కీటకాలు ఉన్నాయా అని తెలుసుకున్నారు ప్రత్యేకంగా ఆశ్రయం కల్పించి అవకాశం ఉన్న సగం నిర్మించిన స్టాపు క్వార్టర్ను కూల్చివేయడానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. విద్యార్థులు కలెక్టర్ మేడమును వేడి నీటి గీజర్లను అందించాలని కోరడం జరిగింది. ప్రిన్సిపాల్ అపర్ణ మాట్లాడుతూ మా హాస్టల్లోని సుమారు 40 అడుగుల వరకు విస్తరించి ఉన్న కాంపౌండ్ వాల్ కూలిపోవడం జరిగింది మా హాస్టల్ కు కాంపౌండ్ వాల్ సాంక్షన్ చేయించగలరని కలెక్టర్ ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రిలిమ్స్ విద్యార్థికి చేయూత

**- పేదరికం ను దూరం చేసే శక్తి చదువు కు ఉంది.**
**- కాకులమర్రి ప్రదీప్ బాబు.**



ఏటూరునాగారం జూలై 24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకుములుగు జిల్లా వెంకటాపురం మండలం వాడగూడెం గ్రామం కు చెందిన జాడి సురేందర్ తాను పేదరికం తో బాధపడుతూ చదువుకొని ప్రిలిమ్స్ క్వాలిఫై అయినాడు. ఐఏఎస్ కావాలన్నా తన కల కోసం కోచింగ్ వెళ్లటానికో డబ్బులు లేక దాతల కోసం ప్రాధేయ పడుతున్న విషయాన్నీ తెలుసుకున్న ప్రదీప్ బాబు గారు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించినరు.ఈ సందర్బంగా ప్రదీప్ బాబు మాట్లాడుతూ, పేదరికం ను జయించుకుంటూ ఇక్కడ వరకు వచ్చిన నీవు, పూర్తి ద్రుష్టి చదువు పై పెట్టి ఉన్నత వాడిగా ఎదగాలని, జిల్లా కు మంచి పేరు తీసుకోరావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాడూరి రఘు, గండపల్లి నర్సయ్య, కాకులమర్రి భాస్కర్, వెంకటాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలి

**- ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**



చెన్నారావుపేట మండల రిపోర్టర్ జులై 24 (నిజం న్యూస్ ) స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి పరచాలని. ఏ ఐ ఎఫ్ డీ ఎస్. (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని ,అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్యా విధానాన్ని కాపాడాలని అన్నారు చినుకు పడితే గ్రౌండ్ వాటర్ తో బురదతో నిండి పోతున్నాయని విద్యార్థులు నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నది అని అన్నారు. వర్షం వరద మొత్తం స్కూల్లోకి రావడం రోడ్డు హైట్ లేవడం ద్వారా స్కూల్ మొత్తం చెరువుతో పచ్చటి గడ్డి బురద తో నిండిపోతున్నా ది విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం ప్లే గ్రౌండ్ లేకుండా పోతున్నది స్కూల్లో చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాలను అభివృద్ధి పరచాలని గ్రౌండ్ మొత్తం మట్టి తో నింపాలని అన్నారు.

## తల్లికి గుడి కట్టిన తనయుడు - ఏనుగుతల శ్రవణ్ కుమార్





**- బుధరావుపేట తన వ్యవసాయ క్షేత్రం లో అద్భుతంగా అమ్మ దేవస్థానం**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 24(నిజం న్యూస్ )నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఉన్న నేటి రోజుల్లో, ఓ కొడుకు తన తల్లి కోసం ఏకంగా గుడినే నిర్మించాడు.పురాణాలలో ఆనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణ కుమారుడు పుణ్యక్షేత్రాలను తిప్పితే, ప్రస్తుతం తల్లికి ఆలయాన్ని నిర్మించాడు.ఖానాపురం మండలానికి బుధరావుపేట గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ తన కన్నతల్లికి ఏకంగా ఆలయాన్ని నిర్మించాడు . ఏదో ఇటుకలు సిమెంటు పెట్టి, నాలుగు గోడలు కట్టి నిర్మిస్తున్నాడు అనుకుంటే తప్పులో కాలేసినట్టే, వాస్తు విశేషాలతో, భగవంతుని కోసం ఆలయాలను ఏ విధంగా అయితే నిర్మిస్తారో అదేవిధంగా శ్రవణ్ కుమార్ తన తల్లి కోసం ఆలయాన్ని నిర్మించాడు.శ్రవణ్ కుమార్ తల్లి సుజాత గత సంవత్సరం మృతిచెందారు. ఆమె చనిపోయి ఇంతకాలం అయినప్పటికీ, తల్లి జ్ఞాపకాలను మరిచిపోలేని శ్రవణ్ కుమార్ అమ్మ కోసం గుడి కట్టాలనుకున్నాడు. . బుధవారం సంవత్సరికం రోజున స్మృతి వనం లో అమ్మకు అద్భుతంగా గుడి కట్టి అమ్మ పైన తనకు ఉన్న ప్రేమను చాటాడు.అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు శ్రవణ్ కు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ నీ మర్యాదపూర్వకముగా కలిసిన బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి



బయ్యారం:జులై.24.(నిజం చెపుతాం ) 2020 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన కే.తిరుపతి గతంలో కేసముద్రం,డోర్నకల్ ఎస్ఐ గా విధులు నిర్వహించిబదిలీ పై ఆదివారం బయ్యారం మండల సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బయ్యారం మండల ప్రజలు శాంతి భద్రతల విషయంలో పోలీస్ సిబ్బందికి సహాయ సహాకారాలు అందించాలని కోరారు.శాంతి భద్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.తుఫాను ప్రభావంతో ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్ల కూడదని జలపాతాలు,నీటి ప్రవాహాల వద్దకు యువత వెళ్లి ప్రమాదలకు గురి కావొద్దని పిలుపునిచ్చారు.

## డాక్టర్ కదిరే కృష్ణ ని చంపుతానని బెదిరించిన చికోటి ప్రవీణ్ వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి మంకాల మల్లేష్**



తొర్రూర్ జులై24(నిజం న్యూస్) వెంకటేశ్వర సుప్రభాతం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరి కృష్ణ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టడం జరిగింది. వాటి గురించి వివరణ ...ఒక ప్రైవేటు కార్యక్రమంలో డాక్టర్ కదిరి కృష్ణ మాట్లాడుతూ సంస్కృతుల్లో ఉన్న వెంకటేశ్వర సుప్రభాతాన్ని తెలుగులో అనువదిస్తూ అర్థం చెప్పే ప్రయత్నం చేస్తూ వివరణ ఇచ్చారే గాని ఎవరిని నిందించలేదు ,దూషించలేదు. మొత్తం వీడియోలు చూపించకుండా కాంట్రవర్సీ చేసే అంశాలను ఆడ్ చేసి దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసి వ్యక్తిగత ఇమేజ్ కోసం వాడుకోవాలని చూస్తూ హిందూ సమాజాన్ని రెచ్చగొడుతున్నారు కదిరి కృష్ణ ఈ విషయంపై వివరణ ఇస్తూ నేను మాట్లాడిన మాటల వల్ల మీ మనోభావాలు దెబ్బతింటే క్షమించండి అని కూడా కోరడమైనది. అయినా కూడా చట్టం నీ లెక్కచేయకుండా డాక్టర్ కదిరి కృష్ణ ని నరకండి ,కొట్టండి చంపండి ,భౌతిక దాడులు చేయండి అంటూ ,నాన్న బూతులు తిడుతూ చీకోటి ప్రవీణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యల వాళ్ల ,ఆ మాటల వల్ల రాష్ట్రంలో, దేశంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లె అవకాశం ఉంది గనుక తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనను అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**- వరంగల్ 2 డిపో డిఎం వి.జ్యోత్స్న.**



ఏటూరునాగారం జూలై 24 నినం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోగురువారం (నేడు) ‘డయల్ యువర్ డీఎం’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలిపారు.గురువారం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని.. సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు .99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ శ్రీమతి వి. జ్యోత్స్న తెలియజేశారు.

## భారీ వర్షాలకు రాపల్లి కోట లో రోడ్లన్నీ బురద మయం




మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 24 (నిజం చెపుతాం) మహాదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామంలో మెయిన్ రోడ్డు బురదతో నిండిపోయింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ బురదతో నిండిపోయాయి. దీంతో గ్రామస్తులు నడవడానికి వీలు లేకుండా పోయింది. రోడ్డుపై కొన్నిచోట్ల నీళ్లు నిలవడంతో గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో నీరు నిలవడంతో దోమలు విపరీతంగా వ్యాపించే అవకాశం ఉన్నందున, గ్రామపంచాయతీ అధికారులు చొరవ తీసుకొని బురద మయమైన రోడ్లను, నీరు నిలవకుండా చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. అసలే వర్షాకాలం. డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున, అధికారులు చొరవ తీసుకొని బురదతో నిండిపోయిన రోడ్లను త్వరితగతిన బురద మరియు నీరు నిలవకుండా చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**-మహాదేవపూర్ నిజం న్యూస్ రిపోర్టర్. - దేవులపల్లి కృష్ణ**

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా దుప్పట్ల పంపిణీ

**- మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు అందజేత:-**



ఎల్లారెడ్డి పేట, జూలై 24, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం డే కేర్ సెంటర్లో వృద్ధులకు దుప్పట్లు, బ్యాగులను మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎఎంసి నర్సింహారెడ్డి, డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు అందే సుభాష్, నమిలికొండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎనగందుల అనసూయ నర్సింలు, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ రావు, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, పందిర్ల పరుశురాం గౌడ్, దేవరాజు, సిత్య నాయక్, ప్రమోద్, నాగరాజు యూత్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మణ్, చందనం శివరామకృష్ణ, బాధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన మండల కాంగ్రెస్ నేతలు




ముస్తాబాద్, జూలై14, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై గణేష్ ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేకే వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరుట్ల మహేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్, ఎన్ఎస్యుఐ సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భానుకుమార్, పోతారం నవీన్ గౌడ్, పోతారం వంశీ గౌడ్, కొట్టూరి నవీన్, (టీం కెకె) సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో సీనియర్ ఉపాధ్యాయులకు ప్రమోషనలలో అవకాశం ఇవ్వాలి

**- జిల్లా విద్యాధికారికి వినతి పత్రం ఇచ్చిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై24, (నిజం చెపుతాం)ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులలో ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఒకే వ్యక్తికి మూడు పోస్టులు ప్రమోషన్లో ఆన్లైన్ ద్వారా రావడం మూలంగా ఒకే పోస్టులో జాయిన్ కావడం జరిగిందని, ఇంకా వేరే సబ్జెక్టులో మిగిలిన రెండు రోస్టర్ పాయింట్లు మిగిలి పోయాయని అట్టి రోస్టర్ పాయింట్లు నిండకుండా ఖాళీగా ఏర్పడుతుండటంతో ఈ ఏర్పడిన ఖాళీలు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ పాయింట్ ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇట్టి అంశం మీద మిగిలిన సబ్జెక్టులో రోస్టరు కోల్పోయిన ఎస్సీ ఎస్టీలకు తిరిగి సీనియార్టీ లిస్టు ప్రకారం మిగిలిన సీనియర్ ఉపాధ్యాయులను ఇంక్లూడింగ్ చేసి లెఫ్టోవర్ వేకెన్సీస్ లో ప్రమోషన్ అవకాశం కల్పించాలని జిల్లా విద్యాధికారి ఎ రమేష్ కుమార్ కి ఉపాధ్యాయ సంఘాల పక్షాన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విద్యాధికారి సానుకూలంగా స్పందించి ఏదైనా పొరపాటు జరిగితే సవరిస్తానని తెలుపుతూ అందరికీ న్యాయం జరిగేలా పాటు పడతానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బిటి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశం, టిఎస్టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హాజు నాయక్, టిటియు జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి, ఉపాధ్యాయులు తారా చంద్ నాయక్, రాజు నాయక్, మడికంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వర్షం లో విద్యుత్ స్తాంభాలను తాకవద్దు




కరీంనగర్ జూలై 24(నిజం చెపుతాం) ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణ%శీ%గా కరెంట్ స్తా%శీ%బలనం ముట్టుకోవద్దాని కరీంనగర్ సోషల్ వర్కర్ యువ నాయకులు గాలిపేల్లి కుమార్ తెలిపారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా లోని ప్రజలంతా అప్రమత్త%శీ%గా వుండాలని అన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భూమి పూర్తిగా తేమగా మారి కరెంట్ స్తంభాల దగ్గర కరెంట్ ఎర్టింగ్ కి కరెంట్ షాకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కరెంట్ స్తంభాల దగ్గరికి ఎవరు కూడా వెళ్లకూడదని కుమార్ అన్నారు ముఖ్యంగా కరీంనగర్ చుట్టూ పక్క చిన్న పిల్లల తల్లి దండ్రులు పిల్లలను కిరాణా షాపులకు, స్కూల కు పంపే టప్పుడు కరెంట్ స్తంభాల జోలికి వెళ్లకూడదని ముట్టుకోకూడదాని వారికి చెప్పి అవగాహన కూడా కలిపించాలాని అందరి తల్లి దండ్రుల్ని కోరుతున్నట్లు తెలిపాడు. అలాగే పొలాలకు వెళ్ళే రైతన్నలు కూడా కరెంట్ వైర్లను చూసుకుని పోలం పనులకు వెళ్ళాలని చేతులకు హాండ్ గ్లోజు షూ కూడా తప్పకుండా వాడాలని రైతన్నలకి తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండ

**- తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు:**

**- ఉన్నత విద్యాభ్యాసానికి తొలగిన అడ్డంకులు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై24, (నిజం చెపుతాం)ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన పేద విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డంకులు తొలగిపోయాయి. వివరాలలోకి వెళితే, రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు - సరోజ దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్ లో ప్రతిభ చూపి ఎస్టీ కేటగిరిలో 824వ ర్యాంక్ సాధించారు. పాట్నా ఐఐటీలో సీట్ వచ్చింది. అయితే రూ. 3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఓ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విద్యార్థినిని హైదరాబాద్ పిలిపించారు. ఆమెకు చదువు పూర్తి చేసేందుకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు అందించనున్నారు. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆమె చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధులత కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళిన మీడియా మిత్రులకు, మధులత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



| Sl. No | Fee Details | Amount requested by the Student Semester wise | Remarks |
|---|---|---|---|
| 7 | Transport | 1500 | |
| 8 | Mess Fee | 19031 | |
| 9 | Health Insurance | 2000 | Fee will be reimbursed |
| 10 | Lap Top | 70000 | |
| 11 | To & Pro Charges | 8800 | |
| | Total | 251831 | |
| | Student Payable amount | 151831 | |

The Tuition Fee is waiver for SCs/STs, hence an amount of Rs.151831/- sanctioned to the DTDO, Rajanna Sircilla District with a direction to disburse the amount to the student account and submit the UC to this office for taking further action.

Hence, the DGM , TRICOR, TG, Hyd is requested to release an amount of Rs.151831/- ( Rupees One lakh Fifty one thousand Eight thirty One Only) in the account of Dist. Tribal Development Officer, Rajanna Sircilla District from the available interest funds subject to reimbursement.

Sd/-
V.Sarveswar Reddy (TW)
For Commissioner of Tribal Welfare (FAC)

Chandana Sarpe
Deputy Director (Scholarships)

To
The DGM,TRICOR, TG, Hyderabad.
The District Tribal Development Officer, Rajanna Sircilla District.

Office of the
Commissioner of Tribal Welfare
Telangana State,
Hyderabad

U O Note No.J3/3099/2024 Dated: 23-07-2024

U.O. Note

Sub :- TWD-Edn.-Other State - Sanction of Post Matric Scholarships to Kum.Badavath Madhulatha D/o Badavath Ramulu R/o Rajanna Sircilla District- Got Admission in B.Tech (Engineering Physics) at IIT,Patna, Bihar State - Release an amount of Rs.151831/- to the DTDO, Rajanna Sircialla -Reg.

Ref: 1. News published in Sakshi Daily News Paper of Rajanna Sircilla District Dt.23-07-2024
2. Seat Allotment order of Kum.Badavath Madhulatha
3. Lr.Rc.No. A1/Spl/2024,Dt.23.07.2024 of DTDO, Rajanna Sircilla District.
4. Instructions of Secretary, TW, Dt. 23-07-2024.

-/-

Attention is invited to the subject and references cited,

Vide reference 1st cited, A News covered by the daily news paper in District Edition of Rajanna Sircilla that " IIT ki vellaleka .. Mekala Kapariga" Kum.Badavath Madhulatha D/o Badavath Ramulu R/o Rajanna Sircilla District has got good rank i.e., 824 in ST Category in JEE Mains and seat allotted in Engineering Physics (4 years, B.Tech) at IIT-Patna, Bihar State and she is unable to pay fee Rs.3.00 lakhs and requested to help her to pay the College Fee.

As per Seat Acceptance letter, Kum.Badavath Madhulatha has got JEE (Mains) Rank 824 under ST Category and allotted seat at IIT, Patna in Engineering Physics (4 years, B.Tech) and paid of Rs. 17500/- for Seat Acceptance Fee on 29.06.2024.

The student is unable to meet the expenditure of her higher studies and requested for financial assistance for an amount of Rs.2,51,831/- including tuition fee. The details are as follows;

| Sl. No | Fee Details | Amount requested by the Student Semester wise | Remarks |
|---|---|---|---|
| 1 | Academic Fee | 20000 | |
| 2 | Hostel Academic Fee | 5000 | |
| 3 | Tuition Fee | 100000 | Total Tuition fee waiver for SCs/STs/PHCs |
| 4 | Hostel | 6500 | Scholarship(MTF) will be sanctioned for Rs.1500/- per month |
| 5 | Other Institute Resources | 14000 | Fee will be reimbursed |
| 6 | Gymkhana | 5000 | |

## గంజాయి కేసులో ముగ్గురు నిందుతుల అరెస్ట్, రిమాండ్ కి తరలింపు

**- 200 గ్రాముల గంజాయి, ఒక గంజాయి మొక్క స్వాధీనం:**



రాజన్న సిరిసిల్ల టౌన్, జూలై 24, (నిజం చెపుతాం) సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఎస్ఐ సుధాకర్ తో కలసి వివరాలు వెల్లడించిన సిఐ మొగిలి,నిందుతుల వివరాలుజక్కనపల్లి వివేక్ సన్/ఆఫ్ పోచమళ్ళు(19) మైలారం గ్రామం, గన్నేరువరం మండలం. ప్రస్తుతం ముస్కానిపేట, ఇల్లంతకుంట మండలం. అంతటి వేణు సన్/ఆఫ్ పర్శరాములు (21) ఇల్లంతకుంట. క్రాంతి, తంగాళపల్లి గ్రామం. ఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండలానికి చెందిన వివేక్, వేణు అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి తంగళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద గంజాయి కొనుగోలు చేసి అట్టి గంజాయి తాగుతూ మిగిలిన గంజాయి అమ్మడానికి వివేక్, వేణు ఇద్దరు వ్యక్తులు తంగాళపల్లి మండలంలోని అంబగుడి వద్దకి వస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను మంగళవారము రోజున మధ్యాహ్నం సమయంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిని విచారించగా, వారు తంగళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద వారికి అవసరం ఉన్నప్పుడల్లా కొనుగోలు చేసి తాగగా మిగిలిన గంజాయి అమ్ముకుంటున్నాం అని చెప్పగా, తంగళపల్లి ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో నిన్నటి మంగళవారం మధ్యాహ్నం సమయంలో క్రాంతి ఇంట్లో తనిఖీ చేపట్టి అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్క స్వాధీనం చేసుకొని బుధవారం ముగ్గురు గంజాయి నిందుతులను రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్క్ఫోర్స్ సిఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించ గలరని, యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, 2024 సంవత్సరంలో నేటి వరకు జిల్లాలో 47 కేసులలో 121 మందిని అదుపులోకి 31.80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



నిర్మల్ బ్యూరో జూలై 24 ( నిజం చెబుతాం ప్రతినిధి బుధవారం దిలావర్పూర్ మండలం సిర్గాపూర్ శివారులోని 664 సర్వే నెంబర్ లో నూతనంగా నిర్మించనున్న సమగ్ర రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ స్థలాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన 17 ఎకరాల స్థలానికి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సర్వే నెంబరును సరిహద్దులను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి ఆర్ సుదర్శన్, తహసిల్దార్ స్వాతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## “సమస్యల పరిష్కారానికై పోరాటాలు ఉధృతం చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్ )తెలంగాణ రాష్టంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యల పరిష్కారానికై ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలనీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్ పేర్కొన్నారు,బుధవారం: డి.జంగయ్య అధ్యక్షతన యాప్రాల్ లో జరిగిన ఆల్వాల్ సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు, అయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు హామీలిచ్చిందని ఆ హామీలను ప్రభుత్వం అమలు చేయాలనీ పేర్కొన్నారు, ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలనీ పిలుపు నిచ్చారు, మేడ్చల్ జిల్లా లోని వివిధ మండలాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు, కౌకూరు గ్రామము సర్వేనెంబర్ 27 లో ఇండ్లు లేని పేదలకు పోరాట ఫలితంగా పేదలకు పట్టాలిచ్చారు, కానీ ప్రభుత్వం పేదలకు పొజిషన్ ఇవ్వలేదని విమర్శించారు,. అట్టి భూములను భూకబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు, పేదలకు పొజిషన్ చూపకుండా ఉంటే సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు,సీపీఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ ప్రసంగిస్తు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు, యాప్రాల్ లోని సర్వే నంబర్ 171లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న, కౌకూరు సర్వే నంబర్ 27 లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న ఆల్వాల్ %వీ=హ% పట్టించు కోవడం లేదని విమర్శించారు,సీపీఐ జాతీయ కౌన్సిల్ కు ఎన్నికైన ఎన్. బాల మల్లేష్ గారిని సీపీఐ మండల కౌన్సిల్ శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, ఆల్వాల్ మండల కార్యదర్శి కె. సహదేవ్, రైతు సంగం జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సిములు, మండల సహాయ కార్యదర్శులు చంద్రయ్య, సల్మాన్ బేగ్, డి. జంగయ్య, నరేంద్ర చారీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 24 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని వసతి సౌకర్యాలతో కలెక్టరేట్ సమీపంలోని బృందావన్ కాలనీలో నిర్మించిన వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక బృందావన్ కాలనీలో విశాలమైన ఒక్కో గదిలో ముగ్గురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులతో వసతి గృహాన్ని నిర్మించగా ఆయా గదులను కలెక్టర్ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. అయితే వసతి గృహ భవన ఆవరణలో పెద్ద షెడ్డును ఏర్పాటు చేసే విషయమై భవన యజమాని నిరాకరించడంతో నామ్స్ ప్రకారం షెడ్డును నిర్మించాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఈ విషయమై మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ తో తాను మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా ఆస్పత్రి సూపరి%శీ%టె%శీ%డెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, వసతి గృహ భవన యజమాని గొల్ల బాలప్ప పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మాక్ ఎలక్షన్




**- ఓటింగ్ వేస్తున్న గిరిజన ఆశ్రమ విద్యార్థులు.**

మహబూబాబాద్ బ్యూరో జులై 24 (నిజం న్యూస్): మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ముత్యాలమ్మ గూడెం పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు గట్టి యాకలక్ష్మి ఆదేశానుసారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దేవేందర్, భరత్, రవి లు మాక్ ఎలక్షన్ పోలింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ ఎలక్షన్ లో విద్యార్థినిలు ఎస్ పి ఎల్ గాను 9 మంది డిఎస్పిఎల్ గా 7 గురు పోటీలో అభ్యర్థినిగా నిలబడడం జరిగింది. పాఠశాలలో ఉన్న 650 మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా భారతదేశ ఎలక్షన్ విధానాన్ని తెలుసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డెన్ తాటి జయసుధ, సీనియర్ ఉపాధ్యాయిని ఉపాధ్యా మొగులయ్య, రమేష్, భాగ్యమ్మ, శారద, రాము, సమ్మలాల్, సతీష్, భారతమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

**డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి.**




మహేశ్వరం, జూలై 24 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని మహేశ్వరం డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులను తన సొంత వాహనం లాగా చూసుకుంటూ ప్రయాణికులను సురక్షంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆయన సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం నేరమని అన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని ఆయన పేర్కొన్నారు. బస్సులను యూటర్న్ తీసుకునేటప్పుడు, రివర్స్ గేర్ లో నడిచేటప్పుడు కండక్టర్ సహాయ సహకారాలను తీసుకోవాలని ఆయన అన్నారు. సంస్థ పరిరక్షణకు ప్రతి ఆర్టీసీ ఉద్యోగి కంకణబద్దులై ముందుకు నడవాలని ఆయన తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్ డ్రైవర్లకు ప్రగతి చక్రం అవార్డులను లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగం జూన్ నెలకు నగదు అవార్డుల ను ప్రధానం చేశారు. ఉద్యోగులు తిరుపతయ్య, సురేష్, సైదులు, బి ఎస్ రెడ్డి, ఎండి అమర్ ఖాన్, సురేష్, శేఖర్ రెడ్డి, మహేందర్, రామచంద్రయ్య, గణేష్, పర్వతాలు, బూపాల్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ అంజమ్మ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి గోతమ్..**



మాడ్గుల జూలై 24 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇప్పటివరకు రైతు బిమాకు దరఖాస్తు చేసుకొని రైతులందరు ఆగస్టు 5వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2024 జులై 28వ తారీకు వరకు భూమి పాస్ పుస్తకం వచ్చిన 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు రైతులందరు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని,బీమాకు దరఖాస్తు చేసుకునే రైతులు పొలం పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం,రైతు బీమా దరఖాస్తు ఫారానికి జత చేసి మీక్లస్టర్ పరిధిలోని రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్ తెలిపారు.

## నేతాజీ నగర్ దోమల నివారణకు చర్యలు



శేరిలింగంపల్లి, 24 జులై (నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం వల్ల అక్కడక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి ములుగు నీరు వల్ల దోమలు చాలా విజృంభిస్తున్నాయి కాలనీలో అనేక విష జ్వరాలు బ్రతుకుతున్నాయి కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలి మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి చెత్త చెదారం వీధుల్లో వేయకుండా జిహెచ్ఎంసి బండికే వేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి సిబ్బంది ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టిన నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, మరియు అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా పరిసరాలు ఉంచుకోవాలని ప్రజలను కోరారు జిహెచ్ఎంసి సిబ్బంది యాదగిరి.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మహేశ్వరం, జూలై 24 నిజం, న్యూస్ ప్రతినిధి: టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మహేశ్వరం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అనుమగల్ల చంద్రయ్య, సీనియర్ నాయకులు కరోల్లచంద్రయ్య ముదిరాజ్, నవీన్, కర్నాటి మనోహర్, మాజీ కో -ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, మాజీ సర్పంచులు మెగావత్ రాజు నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, మోతిలాల్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు క డమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య యూత్ అధ్యక్షుడు దయాల శీను, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ, మిద్దింటి బాలరాజ్, గుత్తి పాండు, వీరి బాబు, కరోల్ల రాజేష్, సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ లో బీజేపీ పార్టీకి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.



శేరిలింగంపల్లి, 24 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, సత్య, శ్రీకాంత్, రాజేష్, రామకృష్ణ, కుమార్, గిరి,సుమన్, మణికంఠ,శ్రీశైలం,వెంకటేష్ గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు.వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,శేఖర్,ప్రభాకర్, ప్రకాశ్ , మహేష్,రమేష్,రంగస్వామి,చిన్న,నర్సింగ్ రావు, శ్రీకాంత్, మధు, నరసింహా ,గోవర్ధన్, సింధు, విష్ణు,సురేష్,శంకర్, స్థానిక నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, 24 జులై ( నిజాం చెపుతాం ) :- ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సాధన ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముద్దుల తనయుడు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు చందానగర్ లోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు కేటీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్న మీ ఆర్.జమ్మయ్య 106 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శేరిలింగంపల్లి.

# సిల్వర్ డేల్ స్కూల్ ఇష్టారాజ్యం




- పాఠశాల పేరుతో సొంతంగా ముద్రించిన పాఠ్య, నోటు పుస్తకాలను విక్రయించిన వైనం
- ఇష్టారీతిన ఫీజుల వసూళ్లు
- పరిమితికి మించిన విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్న వైనం
- ఫీజుల వసూలు పైనే నిర్వాహకుల దృష్టి
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు

చేవెళ్ల, జూలై 24 (నిజం న్యూస్) : ఒకే యాజమాన్యానికి చెందిన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ మరియు చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలోని చిట్టంపల్లి గేట్ దగ్గర గల సిల్వర్ డేల్ స్కూల్ దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతున్నది. ఫక్తు వ్యాపార ధోరణితో ఆ స్కూళ్లలో యాజమాన్యం వ్యవహరిస్తుండంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారింది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువులకే ఖర్చువుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఆ స్కూళ్లలో చదివించాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ఆ స్కూల్లలో ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు చెప్పకనే చెబుతున్నారు. తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం తమకు అనుకూలంగా మార్చుకుందని, అలాగే ప్రతి సంవత్సరం పాఠశాలలు మారిస్తే, పిల్లలకు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో మార్చకుండా ఒకే దగ్గర విద్యను అభ్యసిస్తే బాగుంటుందనే తల్లిదండ్రుల నమ్మకాన్ని సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం అవకాశంగా మలుచుకుందని పలువురు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. స్కూల్ ఫీజులకు తోడు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్ లు, బస్సు ఫీజులంటూ వసూలు చేస్తున్నారని పలువులు తల్లిదండ్రులు తెలుపుతున్నారు. అదేవిధంగా విద్యార్థులకు సరిపోను బస్సులు కొనుగోలు చేయకుండా అరకొర బస్సులతో పరిమితికి మించిన విద్యార్థులను ఎక్కించుకొని, పసిప్రాణాలు విలవిలలాడేలా చేస్తున్నారు. ఒకే బస్సు రెండు రౌండ్లు తిరుగుతుంది. మొదటి రౌండ్ లో పిల్లలను ఎక్కించుకొని చిట్టంపల్లి గేటు దగ్గర గల స్కూల్ వద్ద విద్యార్థులను దింపి, మళ్లీ మరికొన్ని గ్రామాలకు బస్సు వెళ్లి, మరి కొంతమంది విద్యార్థులను ఎక్కించుకొని వచ్చి, ఇక్కడ స్కూల్లో గల విద్యార్థులను దింపి, తిరిగి పరిమితికి మించిన విద్యార్థులను ఎక్కించుకొని చేవెళ్లలోని స్కూల్ వెళ్తుంది.

### పాఠశాల పేరుతోనే ముద్రించిన పుస్తకాల విక్రయాలు...

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోటు పుస్తకాలు అమ్మ వద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా, ఆ నిబంధనలను తుంగలో తొక్కి విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా సిల్వర్ స్కూల్ యాజమాన్యం యదేచ్ఛగా పాఠశాల పేరుతోనే సొంతంగా ముద్రించిన పాఠ్య, నోట్ పుస్తకాలను, బెల్టులను తమ ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. అడ్మిషన్ తీసుకోగానే యదేచ్ఛగా పాఠశాలలోనే పుస్తకాలు కూడా విక్రయిస్తున్నారు. హెూల్ సేల్ రేట్ల కంటే తక్కువగా వచ్చే విధంగా పాఠశాల పేరుతో సొంతంగా ముద్రించిన పుస్తకాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు, వేల రూపాయలలో విక్రయిస్తున్నారు. వీటిని అవసరానికి మించి కొనుగోలు చేయిస్తూ, తల్లిదండ్రులపై ఆర్థికభారం, విద్యార్థులపై పుస్తకాల భారం మోపుతున్నారు. ఆ స్కూళ్లలో చదివే పిల్లలు తప్పనిసరిగా తమ పాఠశాలల్లోనే పుస్తకాలను కొనుగోలు చేయాలని సూచిస్తుండడంతో తల్లిదండ్రులు చేసేదేమీ లేక అడిగినంత డబ్బులు చెల్లించి తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలకు సమీపంలో ఓ అద్దె గదిని తీసుకొని యూనిఫామ్ లను కూడా విక్రయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రతి ఏటా ఇదే తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన సందర్భాల్లో నామమాత్రంగా తనిఖీలు చేసి, చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ శరమాములే అన్నచందంగా ఆ స్కూల్ ల యాజమాన్యం దందా సాగిస్తున్నది.

### మౌలిక వసతులు కరువు..

చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ సమీపంలో గల చిట్టంపల్లి గేట్ వద్ద గల సిల్వర్ డేల్ స్కూల్ లో కనీస వసతులు కరువయ్యాయి. ప్రైవేట్ పాఠశాలల్లో కనీస వసతులైన తాగునీరు, సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేకపోవడం గమనార్హం. ఫీజుల వసూలుపై ఉన్న శ్రద్ధ, వసతుల కల్పనపై చూపించడం లేదని తల్లి దండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఇరుకైన అద్దె భవనంలోని గదులలో కొనసాగుతుంది. క్రీడా ప్రాంగణం, ఓ స్టేజ్ కూడా లేవు. దీంతో ఉదయం ప్రార్థన చేసే పరిస్థితులు లేవు. ఒకవేళ ప్రార్థన చేసినా ఎర్రమట్టి పోసినా, బురద మయమైన దారిలో చేయిస్తారు. ఆడుకునేందుకు స్థలం లేక విద్యార్థులు క్రీడలకు, శారీరక వ్యాయామానికి దూరం అవుతున్నారు. వర్షం వస్తే చాలు తరగతి గదులలోకి వర్షం నీరు వచ్చి చేరుతుంది. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ఆ స్కూల్ లను పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఫీజులు భరించలేక స్కూల్ మార్చాం



ప్రతి సంవత్సరం పాఠశాల మారిస్తే పిల్లలకు ఇబ్బంది అవుతుందని ఉద్దేశంతో మార్చకుండా ఒకే దగ్గర విద్యను అభ్యసిస్తే బాగుంటుందనే విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం అవకాశంగా మలుచుకుని గత సంవత్సరం నుంచి అధిక ఫీజులు పెంచింది. అయినా ఏం చేస్తామని చిట్టంపల్లి గేట్ దగ్గర గల స్కూల్ లో మా పిల్లలను గత రెండేళ్ల నుంచి చదివించాను. ఏటికేడు రూ.వేలల్లో ఫీజులు పెంచుతున్నారు. ఈ సంవత్సరం మరింత ఫీజులు పెంచడంతో, ఆ స్కూల్ నుంచి మార్చి, చేవెళ్ల లోని మరొక స్కూల్ లో అడ్మిషన్ చేశాం.

**- కుమార్, కౌకుంట్ల గ్రామం**

### స్కూల్ లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు



సిల్వర్ డేల్ స్కూల్ లో చదివి పిల్లలు తప్పనిసరిగా తమ పాఠశాలల్లోనే పుస్తకాలను కొనుగోలు చేయాలని సూచించడంతో చేసేదేమీలేక ఒకటవ తరగతికి అడిగినంత డబ్బులు (రూ.3100) ఇచ్చి పుస్తకాలు కొన్నాను.

**- ప్రవీణ్, అంతారం గ్రామం**

### చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సిల్వర్ డేల్ ప్రైవేట్ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించని ఆపాఠశాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

**- రేణుకాదేవి, వికారాబాద్ జిల్లా విద్యాధికారి**

### అలాంటి విద్యాసంస్థపై చర్యలు తీసుకుంటాం



వసతులు లేని ఆ పాఠశాలపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం. అధిక ఫీజులు వసూలు చేసినట్లు తెలితే, ముద్రించిన పుస్తకాలను విక్రయించినట్లు తెలితే ఆ విద్యాసంస్థపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

**- సుశీందర్ రావు, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి**

## మియాపూర్ యం ఏ నగర్ లో కమ్యూనిస్టులమంతా ఏకధాటిగా పోరాడాలి లేకపోతే మన ఇండ్లను దోచుకుంటారు




శేరిలింగంపల్లి, 24 జులై (నిజాం చెపుతాం ):- కమ్యూనిస్టులు ఏకం కాకుంటే ప్రజల్లో పలుచన అవుతాంయంసిపిఐ(యు) పోలిట్బ్యూరో సభ్యులు కామ్రేడ్ కాటం నాగభూషణం కాంగ్రెస్ ఎన్నికల్లో చేసిన,వాగ్దానాలను అమలు చేయాలి కాంగ్రెస్,బిజెపి ఇతర బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా తెలంగాణ సమాజం ఐక్యం కావాలి.మియాపూర్ యం ఎ నగర్ వాసులకు హెచ్ యం డి ఎ అధికారులు ఇచ్చిన నోటీసు లను ఉపసంహరించుకోవాలని,యంసిపిఐ(యు) రెండు రోజుల రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయాలు యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి దేశంలో బిజెపి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్ని చైతన్యం చేసి పోరాడేందుకు కమ్యూనిస్టులం ఏకం కాకపోతే! ప్రజలలో మరింత పలుచన పడతామని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కాటం నాగభూషణం అన్నారు. మియాపూర్ ముజఫర్ అహ్మద్ నగర్ లో మంగళవారము బుధవారము రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ,ఆయన దేశం లో బిజెపి బలహీన పడిన అది ఈ రెండు నెలల కాలంలో అనుసరిస్తున్న పరిపాలన విధానాలను పరిశీలించినప్పుడు అధికారం కోసం సీట్లు తగ్గిన పాలనలో గతం కంటే ఎక్కువ ప్రజా వ్యతిరేక విధానాలను చేపట్టిన పరిస్థితి రాష్ట్రాల హక్కులను హరిస్తున్న తీరు,దేశం లో అట్టడుగు వర్గాల పై పెరిగిన దాడులు అన్ని బిజెపి మతోన్మాద ఫాసిస్టు దృక్పథం స్పష్టం చేస్తుందని అన్నారు. తరహాలో కార్పొరేట్ విధానాలను బలపరిచే కాంగ్రెస్ కేంద్రం లో బీజేపీలతో కూడా ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని,ఈ ప్రమాదం గుర్తించి దేశంలో కమ్యూనిస్టు పార్టీ లు అన్ని ఏకం కావడం లేదా కనీస అంగీకృత కార్యక్రమం రూపోందించుకొని, దేశంలో నియంతృత్వ మనువాద, కార్పొరేట్ ఫాసిస్టు,దోపిడీ పాలకవర్గం కు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని అందులో బాగంగా యంసిపిఐ(యు)-ఆర్ యం పి ఐ లతో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి ఏకం కావడానికి నిర్ణయం చేసుకున్నాం అని మిగితా శక్తులను ఏకం చేయటానికి యంసిపిఐ(యు) పూనుకుంటుంది.అని ఈ దశలో కమ్యూనిస్టు లు అంతా కలిసి రావాలని అన్నారు.యంసిపిఐ(యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి,మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు అనేక వాగ్దానాలను చేసింది,ప్రజాస్వామ్య పద్దతిలో పాలన సాగటం లేదని ఈ ప్రభుత్వం తగిన గుణపాఠం తీసుకోవాలి అని లేకుంటే ఈ రాష్ట్రంలో మతోన్మాద బిజెపి బలపడే ప్రమాదం ఉంది అని, ప్రజలు నియంతృత్వ మతోన్మాద బి ఆర్ యస్,బిజెపి ని కాకుండా కాంగ్రెస్ పార్టీ ని గద్దె మీద కూర్చో బెట్టారని ఇది కాంగ్రెస్ పాలకులకు సోయి లేకుండా పోతుంది అని,ఇది మార్చుకోవాలని అన్నారు.ఈ దోపిడీ పాలకవర్గం లకు వ్యతిరేకంగా తెలంగాణ సమాజం ఏకం కావాలి అని అందుకు యంసిపిఐ(యు) చేస్తున్న కృషి కి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అన్నారు.యంసిపిఐ(యు) పార్టీ ఆద్వర్యంలో గత 40 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న మియాపూర్ డివిజన్ ముజఫర్ అహ్మద్ నగర్ బస్తీ,వాసులకు నోటీసు లు ఇవ్వటం సరైన చర్య కాదని ఈ ప్రాంతం లో వందలాది కోట్ల రూపాయల విలువైన భూములను భూకబ్జా దారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారు,సత్యవాణి లాంటి వారు వందలాది ఎకరాల భూములను అక్రమంగా ఆక్రమించి,చెరువు కుంటలు,శిఖం భూములు ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి,ప్రభుత్వం ఏమనకుండా జానెడు జాగా లో ఇండ్లు నిర్మాణం చేసుకున్న పేద ప్రజలకు నోటీసు లు ఇవ్వటం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్,కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న,ఎన్ రెడ్డి, హంసా రెడ్డి,వి.తుకారాం నాయక్, గోనె కుమారస్వామి,మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు జబ్బర్ నాయక్,మైదంశెట్టి రమేష్, నర్రా ప్రతాప్,కంచ వెంకన్న,గుండె బోయిన చంద్రయ్య,కుసుంబ బాపురావు,పల్లె మురళి,వంగాల రాగసుధ,తాండ్ర కళావతి,అంగడి పుష్ప,పి.బాగ్యమ్మ,కనుకం సంధ్య, గడ్డం నాగార్జున,మాస్ సావిత్రి పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయినీలు నిర్మల,అక్సాకార్ లకు ఆత్మీయ వీడ్కోలు

మాడ్గుల 24 జులై (నిజం చెపుతాం) : ప్రాథమిక పాఠశాల మాడ్గులలో 12 సంవత్సరాలు విధులు నిర్వహించిన నిర్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడదవెల్లి,అక్సాకార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడ్గులకు పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా మాడ్గుల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సర్దార్ నాయక్ పాల్గొని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి పదోన్నతి పొందిన ఉపాధ్యాయనీలకు పూలమాలవేసి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరామ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సర్దార్ నాయక్ పాల్గొని మాట్లాడుతు పదోన్నతి పై ఉద్యోగులు వెళ్ళడం సహజమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు దేవయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూదనా చారి, జిల్లా కార్యదర్శి నాగేంద్రం,కులుకులపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ప్రధానోపాధ్యాయులు రామలింగం,ఉపాధ్యాయులు సత్యనారాయణ,ప్రభాకర్ రెడ్డి, వసంత కుమారి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పదవి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి ఇవ్వాలి



శేరిలింగంపల్లి, 24 జులై ( నిజాం చెపుతాం ) :- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీ నాయకుడైన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర జై బీసీ రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంజన్ కుమార్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు బీసీలకు కాంగ్రెస్ పార్టీ తగిన స్థానం కల్పించట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు యాదవ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకులు మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ గారికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ సంఘాల తరఫున కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేస్తున్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ కుల గణన జరిపి 42 శాతం రిజర్వేషన్ కల్పించి దామాషా పద్ధతిన సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు అంజన్ కుమార్ యాదవ్ కష్టనార్షాలకు వచ్చి కాంగ్రెస్ పార్టీని వీడకుండా సేవలందించిన సీనియర్ నాయకుడు పిసిసి అధ్యక్ష పదవికి అర్హుడు కూడా బీసీలకు సమయుచిత స్థానం కల్పించితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తిరిగి ఉండదు

## తెలంగాణకు మొండి చేయి చూపిన కేంద్ర ఆర్థిక బడ్జెట్

**- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్.**



మహేశ్వరం, జూలై 24 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు మొండి చేయి చూపడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక బడ్జెట్ పై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు భారీ నిధులను కేటాయించి తెలంగాణకు కు మొండిచేయి చూపడం కేంద్ర ద్వంద వైఖరికి నిదర్శనం అని ఆయన తెలిపారు. కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. దేశంలో బిజెపి పాలిత మిత్రపక్షాలకు చెందిన రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆయన నిరసన వ్యక్తపరిచారు. బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు ఒక రూపాయి నిధులను కూడా తీసుకురాక పోవడం వారి అసమర్థ విధానాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఏపీ పునర్విభజన అంటే తెలంగాణ కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు. కేంద్రం బడ్జెట్ ను సవరించి తెలంగాణకు నిధులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రానికి మద్దతు ఇచ్చిన పార్టీలకే లాలూచీపడి కేంద్రం నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తన పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం దిగివచ్చి తెలంగాణకు అధిక నిధులను కేటాయించాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



( నిజం న్యూస్ జూలై 24 జుక్కల్ ఆకాష్ ) కామారెడ్డి జిల్లా : మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామంలో బుధవారం రోజున మాజీ ఐటి శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్యానల్ స్పీకర్ మరియు మాజీ శాసన సభ్యుడు హన్మంత్ షిండే హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వై.గోవింద్ , పాకలి విజయ్ , మాజీ సర్పంచ్ ఎం.కె.పటేల్ , ఉద్యమ నాయకులు హన్మాండ్లు , మాధవ్ గురూజీ , విజ్జు సెట్ , యువ నాయకులు గంగాధర్ ,మరోతి , రాజు , కంచిన్వార్ రవి , లక్ష్మణ్ , గౌతమ్ , కిషన్ ,శంకర్ ,రాములు పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు.



**కల్వకుర్తిలో..** కల్వకుర్తి పట్టణంలోని మాజీ రాష్ట్ర మంత్రి వర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఘనంగ జన్మదిన వేడుకలను నిర్వహించిన అనంతరం వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం, కిరాణం సరుకులు, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్ల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం , మండల బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్ , కేటిఆర్ సేవా సమితి అంకు సురేందర్, వట్టెపు కిషోర్, డాక్టర్ శివరాం,డొక్క లింగం, అల్లుడు కృష్ణ, తాళ్ల సురేష్, భీమయ్య, నాగరాజు రామకృష్ణ ,సిద్దు, బాలరాజు ,గణేష్, బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




**కల్వకుర్తిలో...** కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఇంటి ఆవరణలో తెలంగాణ తొలి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గా బంగారు తెలంగాణ వారధి భవిష్యత్తు తెలంగాణ రథసారథి కెటి రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే విషయంలో అనేక కృషి చేశారు. లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించిన మేధావి అని నాయకులు కేటీఆర్ ని కొనియాడారు తదనంతరం కేటీఆర్ భారీ ఫ్లెక్సీ కటౌట్ ఏర్పాటు చేసి కేకులు కట్ చేశారు మరియు కార్యకర్తలు నాయకులు ఒకరికి ఒకరు కేకును తినిపించుకోని ఆ లింగనం చేసుకున్నారు. పండుగను తలపించే విధంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు భాన సంచా పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇదే విధంగా పార్టీ కార్యక్రమాలలో కూడా నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు సహకరించుకొని కలిసిమెలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, జర్పుల దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ముజఫర్ రెహ్మాన్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ,రైతు జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,రైతు కోఆర్డినేటర్ వీరయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, హరిచంద్, శ్వేత, భూనాథ్, నరసింహ, భాగ్యమ్మ, జంగయ్య, సేవ్య నాయక్, వెంకటేష్, లాయక్ అలీ, మాజీ ఎంపీటీసీ మంజుల, చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్లు రామకృష్ణ, శారద, పాండు ,స్థానిక నాయకులు గంప శీను, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నరసింహ, రామచంద్రయ్య,రమేష్, రామకృష్ణ, పాండు, కొప్పు,కృష్ణ, శ్రీను, సూర్య,లక్ష్మణ్,జగన్, రాజు, అంజి,శ్రీకాంత్,రాజా, జైపాల్, కరుణాకర్,సురేష్, మండల నాయకులు కార్యకర్తలు పార్టీ అధ్యక్షులు యూత్ వింగ్ అధ్యక్షులు పాల్గొన్నారు.



**మెట్ పల్లి జులై 24 ( నిజం చెపుతా%శీ%)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి కౌన్సిలర్లు, బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

**మేడ్చల్ లో...** బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల




తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా నాచారం డివిజన్ వైజయంతి టాకీస్ వద్ద డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# ఇది దేశ బడ్జెట్ కాదు కుర్చీ కాపాడుకునే బడ్జెట్ ఎన్.ఎస్.యు.ఐ మండల్ అధ్యక్షులు - శాబుద్దీన్



కల్వకుర్తి కడ్తాల్ జులై 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):– కేంద్ర బడ్జెట్ పై ఎన్.ఎస్.యు.ఐ మండల్ అధ్యక్షులు మండిపడ్డారు. ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అన్ని ఏద్దేవా చేసారు.కేంద్ర బడ్జెట్ లో తెలంగాణా కు మొండి చేయి చూపించారు. పార్లమెంట్ లో 8 మంది బీజేపీ ఎంపీ అభ్యర్థులు ఉన్న అందులో ఒక కేంద్ర మంత్రి మరియు ఒకరు కేంద్ర సహాయ మంత్రి ఉన్న తెలంగాణ కు బడ్జెట్ తెకపోవడం చేతగాని తనమే అన్ని నసుయ్ ఎన్.ఎస్.యు.ఐ మండల్ అధ్యక్షులు శాబుద్దీన్ పత్రిక సమావేశంలో తెలిపారు.

# జులై 28 న మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**- జులై 28 న కల్వకుర్తి పట్టణంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



కల్వకుర్తి జులై 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):–కల్వకుర్తి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అధికారుల తో కలిసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల జులై 28 న (ఆదివారం) రోజు సాయంత్రం 3.గంటలకు కొట్రా చౌరస్తా కు మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహా విష్కరణకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, హాజరుకాన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని ఏర్పాట్లు పూర్తిగా నిర్వహించాలని అధికారులను పార్టీ నాయకులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో 15000 మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కావున ప్రజలు, పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బానోత్ సంతోష్ ఐఏఎస్ , ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ , కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా హెల్మెంట్లు బహుకరించిన కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్)బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్ ) పుట్టిన రోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ కౌదన్య భవన్ లో జరిగిన మెగా రక్తదాన శిబిరం మరియు హెల్మెట్ పంపిణీ కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో %దీ=వా% పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.

# శివరేజ్ లైన్ పరిష్కారం కోసం ఇంద్ర నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్)బుధవారం ఇంద్ర నగర్ మెట్ల గల్లీ లో వున్నా సేవరేజ్ సమస్య పరిష్కారం కోసం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు జలమండలి డిజియం రజనీకాంత్ రెడ్డి, సూపర్వైసర్ కిషన్ తో కలసి ఇంద్రనగర్ లో పర్యటించడం జరిగినది. కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాగత్ గ్రాండ్, మరియు లేక్ వ్యూ బార్ అండ్ రెస్టారెంట్ నుంచి వస్తున్న వ్యర్థాలను బార్ సిబందిని పిలిపించి వెంటనే సిల్ట్ ఛాంబర్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొందర్లోనే మెట్ల నుండి షేకర్ బస్తీ వరకు కొత్త లైన్ వేయిస్తామని తెలిపారు. వీరితో పాటు పూస సత్తయ్య, ఆదినారాయణ, వెధవతి, రాపోలు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ ను జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకునే చర్చల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్)ఉప్పల్ భగాయత్ లేఔట్ ను హెచ్ఎండిఏ వారు జిహెచ్ఎంసి వారికి స్వాధీనం చేసే ప్రక్రియ నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు గతంలో హెచ్ఎండిఏ ఇచ్చిన హామీల గురించి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకి వివరించారు. హెచ్ఎండిఏ వారు లేఔట్ లో రైతులకు ప్లాట్లు కేటాయించే సమయంలో కొన్ని సామాజిక అవసరాల కోసం కొన్ని ప్లాట్లను కేటాయించి నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చి ప్లాట్లు కేటాయించడం జరిగింది. లేఔట్ చేసే సమయంలో లి2500 గజాల విస్తీర్ణంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, లిఐదు ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా లి8 ఎకరాల పార్కు స్థలంలో లిఇండోర్ స్టేడియం నిర్మిస్తామని, లిస్విమ్మింగ్ పూల్, లిక్లబ్ హౌస్, లిఓపెన్ జిమ్, వీటితోపాటు లిరైతు బజార్ కి కొంత స్థలం కేటాయించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలియజేశారు. గతంలో హెచ్ఎండిఏ కమిషనర్ ని కలిసి కూడా ఇవే సమస్యలు, అలాగే సౌకర్యాల, గురించి అసోసియేషన్ సభ్యులు ప్రస్తావించగా వారు హెచ్ఎండిఏ అధికారులతో చర్చించి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని సమస్యలు విన్న డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ త్వరలో హెచ్ఎండిఏ వారు జిహెచ్ఎంసి వారు విస్తృత సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆ సమావేశానికి అసోసియేషన్ సభ్యులను కూడా ఆహ్వానిస్తామని అక్కడ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి మేకల శివారెడ్డి , దుబ్బ నరసింహారెడ్డి మేకల హనుమంత్ రెడ్డి సల్లా రాజి రెడ్డి గోనె అర్జున్ రెడ్డి , సల్ల వీరా రెడ్డి షామీర్పేట్ ధర్మారెడ్డి , ఒక్కంటి శ్రీనివాస్ పిసాటి అంజిరెడ్డి, పిల్లి నాగరాజు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగేష్, కాయ హనుమంత్, రంగ భాస్కర్, శివ, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సరస్వతి శిశు మందిర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ ను బహుకరించిన బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజం న్యూస్)బుధవారం బిఆర్ఎస్ ఐటీ శాఖ మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ఉప్పల్ టెన్త్ డివిజన్ భరత్ నగర్ లో గల సరస్వతి శిశు మందిరం విద్యార్థులకు పిల్లి నాగరాజు చేతుల మీదుగా స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి,గోనె అర్జున్ రెడ్డి ఏం అంజిరెడ్డి మంచి కంటి రాజు వర్ధన్ మించ కృష్ణ రంగ భాస్కర్ గౌడ్ కాయ హనుమంతు ముత్యం గారి శివ సలీం బూడిద జాంగిర్ గౌడ్ అల్లా భాష అరటికాయల శ్రీనివాస్ ఎం హరి, ఏం జనార్ధన్ ఎం యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# లక్ష లోపు రుణం తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరగాలి- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 24 (నిజం చెపుతాం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం లక్షలు లోపు రుణమాఫీ చేసినామని సంబరాలు మరియు పాలాభిషేకం చేస్తున్నప్పటికీ కేవలం 25 శాతం మంది రైతులకు మాత్రమే లక్ష లోపు రుణమాఫీ జరిగింది రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల పైచిలుకు రైతు లు లక్షలోపు రుణం తీసుకున్న వారు ఉంటే కేవలం 11,50,000 మందికి రుణమాఫీ జరిగింది మిగిలిన రైతుకు రుణమాఫీ జరగలేదు వీరికి రుణమాఫీ విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు దీని విషయంలో బ్యాంకర్లు గాని, వ్యవసాయ అధికారులు గానీ స్పష్టత ఇవ్వడం లేదు మిగిలిన రైతులకు కూడా మరణమాఫీ జరిగే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి ఎలక్షన్ సమయంలో ఎటువంటి నిబంధన లేకుండా మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఈ విధంగా నిబంధనలు పెట్టడం రైతులను మోసగించడమే అదేవిధంగా రుణమాఫీ జరిగిన రైతులకు కూడా అకౌంట్ లో డబ్బులు సరిగా పడడం లేదు మరియు మిత్తి చెల్లిస్తేనే మాఫీ జరుగుతుంది దీని విషయంలో ప్రభుత్వం తమకేది పట్టనట్టుగా వ్యవహరిస్తుంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్ల నుండి లక్ష లోపు ఉన్న రైతుల పూర్తి జాబితాను తీసుకొని అందరికీ రుణమాఫీ జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నాను

# కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 24,నిజం న్యూస్)బి ఆర్ ఎస్ ఎల్ పి కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


# మాజీ ఎంపీపీ దేవేంధర్ ను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**- ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు**



ఇబ్రహింపట్నం జులై 24 (నిజం చెపుతా%శీ%) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల కాలు కు గాయం అయ్యి విశ్రాంతి తిసుకుంటున్న మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్ ను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకుని పలు సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. ఇక్కడ మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్కిడీ నర్సక్క,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇది వికసిత భారత బడ్జెట్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 24 (నిజం న్యూస్) పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ వికసిత భారత్ బడ్జెట్ అని బిజెపి సీనియర్ నేతనాగురావు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ను ఆయన స్వాగతించారు. ముందు చూపుతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే బడ్జెట్ అన్నారు. విద్యా ఉపాధి, నిరుద్యోగులు,మహిళలు,పేదల అభివృద్ధి కోసం బడ్జెట్ లో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని అన్నారు. కొత్త పన్ను విధానంలో మార్పులు,గ్రామీణ అభివృద్ధి,ట్యాక్స్ లో మార్పులు,బంగారం ధరల తగ్గింపు మంచి పరిణామాలనీ అన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ వికసిత భారత్ కు మరింత బాటలు వేసింది అన్నారు.

# రామంతపూర్ చిన్న చెరువులో మహిళా మృతదేహం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24,( నిజా%శీ% న్యూస్ ) ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ చిన్న చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది, స్థానికులకు చెరువుల మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,